సంపుటం 12 సంచిక 306

రిజిస్టర్ నం. H 45; స్థాపితము 1925

గోలకొండపత్రిక

1-12-1959 హైదరాబాదు. మంగళవారం

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డిఎం.ఏ

4 పేజీలు
7 నయాపైసలు

101069

సఫాయివారల ఇనుప మూకుళ్లు జుమ్మేరాత్ బజార్‌లోకి !

హైదరాబాద్, నవం 30

హైదరాబాద్ నగర వీధులలోని చెత్త ఎత్తడానికి సఫాయి పని వారలకు ఇస్తున్న ఇనుప మూకుడులు జుమ్మేరాత్ బజార్‌లో అమ్మకానికి వస్తున్నాయి. మున్సిపల్ కార్పొరేషన్ దృష్టికి ఈ అంశాన్ని కార్పొరేటర్ పోకర్‌మల్ గుర్తు తీసుకొని వచ్చారు.

కార్పొరేషన్ ప్రశ్నోత్తరాల సమయంలో ఈ అంశం చర్చకు వచ్చినది. కమిషనర్ సి.ఎస్. శాస్త్రి ఈ ఇనుప మూకుడుల కొనుగోలు గూర్చి తెలిపారు.

స్టేట్ ఆర్కైవ్స్ హైదరాబాద్
NEWS PAPER RECORDS
FILE COPY

ఏతాంకా దినోత్సవం

(డిసెంబరు 7)

మాజీ సైనికులు వారి కుటుంబాల సంక్షేమానికి సాయపడండి.

కేంద్రప్రభుత్వ ఉద్యోగుల వేతనాలపెంచింపు

ప్రభుత్వానికి ఏటా రు. 16 కోట్ల అదనపు ఖర్చు: కనీస వేతనం రు.75నుండి 80కు పెరుగుదల, బేసిక్ వేతనంలో కరువు భత్యం విలీనం

పే కమీషన్ సిఫార్సులపై ప్రభుత్వ నిర్ణయాల వెల్లడి

న్యూఢిల్లీ, నవంబర్ 30

కేంద్ర ప్రభుత్వోద్యోగుల వేతనాలు, అలవెన్సుల విషయమై పే కమీషన్ చేసిన సిఫార్సులలో అధికభాగం భారత ప్రభుత్వం ఆమోదించినది. ప్రస్తుతం రు. 75 గా ఉన్న కేంద్ర ప్రభుత్వోద్యోగి కనీస నెల జీతం రు. 80 అవుతుంది. కరువు భత్యం మొత్తం బేసిక్ వేతనంలో కలుపబడుతుంది. ఈ సిఫార్సుల్ని ఆమోదించడం వలన ప్రభుత్వానికి ఏటా రు. 16 కోట్ల ఖర్చు పెరుగుతుంది. ఈ సిఫార్సులు యీనవంబర్ 1నుండీ అమలులోనికి వస్తాయి.

సుప్రీం కోర్టు న్యాయమూర్తి శ్రీ బచ్చు జగన్నాథదాస్ అధ్యక్షతలో పనిచేసిన పే కమీషన్ నివేదికను, దానిపై ప్రభుత్వ నిర్ణయాలనూ నేడు లోకసభలో ఆర్థిక మంత్రి శ్రీ మురార్జీ దేశాయ్, రాజ్యసభలో రెవిన్యూ, పౌర వ్యయాల మంత్రి శ్రీ జెజవాడ గోపాలరెడ్డి ప్రకటించారు.

ఈ సిఫార్సులలో ప్రభుత్వం ఆమోదించినవాటిలో రెండు ముఖ్యమైనవి: కనీస వేతనం రు. 75 నుండి 80కి పెంచడం. మరొకటి 1957 నాటి తాత్కాలిక సహాయంకు ముందున్న కరువు భత్యాన్ని బేసిక్ వేతనములో విలీనం చేయడం, మూడో సిఫార్సు కనీస వేతనం రు. 80 ని బేసిక్ వేతనం రు. 70, ప్రత్యేక కరువుభత్యం రు. 10 క్రింద విడదీయడం.

8½ శాతం వయస్సు

8½ శాతం వయస్సును పెంచాలనే పే కమీషన్ సిఫార్సును మాత్రంప్రభుత్వం ఆమోదించలేదు. కమీషన్ ఆ వయస్సును 58 సంవత్సరాలకు పెంచాలని సిఫార్సు చేసింది. ఈ వయస్సును పెంచడంలో యువకుల ఉద్యోగావకాశాలకు కొంత దెబ్బ తగలడం, 55 ఏండ్లకు పైబడినవయస్సుగలవారినిఉద్యోగంలో నిలపడం వలన కలగగల చెడు ఫలితాలదృష్ట్యా ప్రభుత్వం యీసూచనను నిరాకరించినది.

సర్వీసు విస్తరణను మంజూరి చేయడంపై ప్రస్తుత నియమాలు కొనసాగాలనిప్రభుత్వంనిర్ణయించినది. శాస్త్రీయ సాంకేతిక నిపుణులకు స్వేచ్ఛగా యీ పొడిగింపు యివ్వబడుతుంది. మిగిలిన వారి విషయమై చాల ప్రయోజనకరమని తేలితేనే అలా చేయాలి.

ఎక్కువ జీతం పచ్చే ఉద్యోగులకు యిచ్చే మొత్తం జీతం రూపంలోనే ఉండాలి గాని ప్రత్యేకంగా కరువు భత్యం ఉండరాదనే కమీషన్ సిఫార్సును ప్రభుత్వం ఆమోదించినది.

ఇంటిఅద్దె, ఖర్చుతో కూడిన ప్రాంతాలలో కాంపెన్సేటరీ అలవెన్సుల విషయమై కమీషన్ సిఫార్సుల్ని ప్రభుత్వం కొన్ని మార్పులతో ఆమోదించినది.

జనాభానుబట్టి ప్రాంతాలను విభజించి యింటి అద్దె అలవెన్సు యిచ్చే ప్రస్తుత విధానం కొనసాగాలని కమీషన్ పేర్కొన్నది. ఇంటి అద్దె అలవెన్సు రు. 75 కు తక్కువ వేతనంగల వారికి రు. 10 ప్రథమ తరగతి నగరం, రు. 7-50, బి. తరగతి రు. 5, సి. తరగతి యివ్వాలని నెలకు రు. 75-100 మధ్యజీతంగలవారికివరసగారు.15,10, 7-50 ఉండాలనీ. రు. 100-200 మధ్య వారికి 20,15,7-50, రు. 200 పైన జీతం ఉన్నవారికి జీతంలో 10శాతం, 7 న్నర శాతం, ఏమీ లేకుండాను ఉండాలని కమీషన్ సిఫార్సు చేసింది.

ప్రభుత్వం రు. 100-499 మధ్య జీతంగల వారికి రు. 20కి తగ్గకుండా 15 శాతం జీతాన్ని, రు. 500-999 జీతంగల వారికి 12 న్నర శాతం అలవెన్సు యిచ్చేటట్లు నిర్ణయించినది

"ఎ" తరగతి నగరాలలోని నెలకు రు. 150 కు తక్కువ జీతంవచ్చే ఉద్యోగులకు రు. 7-50కు తక్కువకాకుండా రు. 12-50 కు మించకుండా ప్రత్యేక కాంపెన్సేటరీ అలవెన్సు యివ్వాలని ప్రభుత్వం నిర్ణయించినది. నెలకు రు. 150 కు ఎక్కువ జీతం వచ్చే వారికి రు.12-50 నుండి రు. 75 మధ్య 8 శాతం కాంపెన్సేటరీ అలవెన్సు యివ్వబడుతుంది.

"బి" తరగతి నగరాల విషయమై రు. 500 కు తక్కువ వేతనం వచ్చే వారందరికీ 5 శాతం రు. 5-10 మధ్య చెల్లించబడుతుంది.

మొత్తం యీ కొత్త స్కేల్సు అమలువలన ఏటా రు. 16 కోట్ల అదనపు ఖర్చవుతుంది. 1959 నవంబర్ 1 నుండి యివి అమలుకు వస్తాయి. అయితే 1959 జూలైనుండి అక్టోబర్ 31 వరకూగల సమయంలో కొత్త స్కేల్సు ప్రకారం వేతనాలు లెక్కకట్టబడుతాయి. కానిరొక్కం ఇవ్వబడదు. అదనపు మొత్తం ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ మొత్తాలకు జమకట్టబడుతుంది.

ప్రస్తుత జాతీయ ఆర్థిక వ్యవస్థలో యీ సిఫార్సుల అమలువలన "చాల భారం" పడుతుందని ఆ ప్రకటనలో పేర్కొనబడింది. ఈ అదనపు భారం యొక్క ఫలితాల్ని అదుపులో ఉంచి, ధరలు పెరగకుండా తగుచర్యల్ని గైకొనాలనే ప్రభుత్వ సంకల్పం ప్రకటించబడింది.

ఉద్యోగులంతా ప్రావిడెంట్ ఫండ్‌కు చందాలివ్వడాన్ని నిర్బంధం చేయాలనే సిఫార్సునుకూడా ప్రభుత్వం ఆమోదించినది.

విదేశస్థులకు తలపంచమని శపథం

దేశస్థులంతా గైకొనాలని శ్రీపంత్ ఉద్బోధ

న్యూఢిల్లీ, నవంబరు 30

ఏ పరిస్థితుల్లోగాని తాము విదేశస్థులకు తలవంచబోమని కాని తోటిదేశస్థుల అభిలాషను తాము మన్నిస్తామని దేశ ప్రజలంతా శపథంగైకొనాలని కేంద్రహోంమంత్రి శ్రీగోవిందవల్లభ పంత్ అన్నారు. ఈశపథము మనం గైకొంటే చాలవరకు మన అంతరిక సమస్యలు ఇతర సమస్యలు పరిష్కారం కాగలవని ఆయనన్నారు.

ఢిల్లీకి ఏడాదిబొడవునా నీటిసరఫరా కొరత లేకుండా చేసేందుకుగాను యమునానదిమీద కోటిన్నరరూపాయల ఖర్చుతో నిర్మించదలిచిన బారేజ్‌కి నిన్న శ్రీపంత్ ప్రారంభోత్సవం జరిపారు. దేశాన్ని ఎదుర్కొంటున్న అనేక తీవ్రసమస్యలున్నాయి. చేతనైనంతగా ప్రభుత్వం వాటిని పరిష్కరిస్తున్నది. ఏమైనప్పటికీ సమస్యా పరిష్కారశక్తి ప్రజలదే. ప్రజలు కష్టాలన్నింటినీచాటి బలంగా ఐక్యంగా నిలబడాలిఅని శ్రీపంత్ ఉద్బోధించారు.

పింప్రీ ఫ్యాక్టరీలో మంచిరకం పెన్సిలిన్ ఉత్పత్తి

ప్రభుత్వం తగుచర్యల్ని గైకొంటున్నదని మంత్రి వివరణ

న్యూఢిల్లీ, నవంబర్ 30

ఆరోగ్యమంత్రి శ్రీ డి.సి. కర్మార్కర్ నేడు లోకసభలో ఒక ప్రశ్నకు జవాబిస్తూ పింప్రీలోని ప్రభుత్వ పెన్సిలిన్ ఫ్యాక్టరీలో మంచిరకం పెన్సిలిన్‌ను ఉత్పత్తి చేయడానికి అన్ని విధాలైన చర్యల్ని ప్రభుత్వము గైకొంటుందన్నారు.

ఫిర్యాదులు రావడానికి అవకాశం లేకుండా పెన్సిలిన్ క్వాలిటీ విషయంలో అధికశ్రద్ధ వహిస్తామని ఆయనన్నారు. పింప్రీ ఫ్యాక్టరీలో మంచి పెన్సిలిన్ ఉత్పత్తి కావడం లేదని యిటీవలగా ఫిర్యాదు లొస్తున్నవని కర్మార్కర్ అన్నారు.

స్వర్గీయ వి.డి. త్రిపాఠీ లోకసభ సభ్యుడును ఇంజక్షన్ యిచ్చిన పెన్సిలిన్‌తో తయారైన సెట్లులో శాంపిల్‌ను ఫ్యాక్టరీ క్వాలిటీ కంట్రోలు డివిజన్‌వారు మళ్ళీ పరీక్షించారని ఆయనన్నారు.

భూమిశిస్తుపైలోకల్ సెస్సుహెచ్చింపు

ప్రభుత్వ సంకల్పం: ఏటా రు. 3 కోట్ల అదనపు ఆదాయం లభించగలదని అంచనా

హైదరాబాద్, నవం 30

గ్రామ పంచాయతీల ఆదాయాన్ని అభివృద్ధి చేయడానికి గాను భూమి శిస్తులో ప్రతి రూపాయికి 50 నయాపైసల చొప్పున లోకల్ సెస్సును విధించాలనే ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా పరిశీలిస్తున్నదని మంత్రివర్గ ప్రతినిధి ఒకరు నేడు విలేఖరులకు చెప్పడించారు.

ప్రస్తుతం ఆంధ్ర, తెలంగాణ ప్రాంతాలలో భూమి శిస్తుపై స్థానిక సెస్సు రేట్లు వేరువేరుగా ఉన్నవనీ, ఆంధ్రలో రూపాయికి 5 అణాలు, తెలంగాణలో మూడణాలు వసూలు చేయబడుతున్నదనీ ఆయనన్నారు.

పంచాయతీలు, పంచాయతీ సమితులు, జిల్లా పరిషత్తులు ప్రజాస్వామ్య వికేంద్రీకరణ కార్యక్రమంక్రింద అభివృద్ధి కార్యక్రమాల్ని అమలు జరపడంలో పరిపాలనా బాధ్యతల్ని నిర్వహించాలి గనుక వాటి ఆదాయాన్ని హెచ్చించడం అవసరం.

స్థానిక సెస్సు 50 నయాపైసలలో 12 పైసలు, మరిషికి 50 నయాపైసల చొప్పున మరో పద్దుపైన భూమి శిస్తు నుండి పంచాయతీకి కేటాయించాలని ప్రభుత్వం సంకల్పిస్తున్నది.

ఈపన్ను హెచ్చింపువలన రు.3కోట్ల అదనపు ఆదాయం రాగలదని అంచనా వేయబడింది.

రానున్న శాసన సభా సమావేశంలో ప్రతిపాదించనున్న పంచాయతీ బిల్లుకూడ ఆర్డినెన్సు మున్నగు పన్నులు విధించి ఆదాయాన్ని సంపాదించుకొనే అధికారాల్ని పంచాయతీలకిస్తుంది.

పంచాయతీ సమితులు, ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల అమలుకు పంచాయతీలను సాధ్యమయినంత ఎక్కువగా వినియోగించుకోవాలని ప్రభుత్వము నిర్ణయించినట్లు ఆ ప్రతినిధి అన్నారు.

లడక్ సంఘటనలో చనిపోయిన పోలీసులు

ఒక్కొక్కరి కుటుంబానికి రు. 2000 చొప్పున పరిహారం

న్యూఢిల్లీ, నవం 30

ఇటీవలి లడక్ సంఘటనలలో చనిపోయిన కానిస్టేబిల్స్ కుటుంబాలకు రు. 2000 చొప్పున ప్రత్యేకంగా ఇవ్వబడుతుందని హోం వ్యవహారాల మంత్రి శ్రీ దాతార్ నిరంజన్‌సింగు ప్రశ్నకు నేడు రాజ్యసభలో సమాధానం చెప్పారు.

పోగోలు గ్రామంలో పంచాయితీ పార్కు

చల్లపల్లి రాజాచే ప్రారంభోత్సవము

విజయవాడ, నవంబరు 30

చల్లపల్లిరాజా శ్రీయార్లగడ్డ శివరామ ప్రసాద్ (ఎం.ఎల్.ఏ.) నవంబరు 25 వ తేదీన దివిసీలూ కాపోగోలు గ్రామములో పంచాయతీ పార్కుకు, రేడియోగదికి ప్రారంభోత్సవంచేశారు.

ఈ రేడియోగది మొత్తం రు. 1500 ఖర్చుతో నిర్మించబడింది. అందులో శ్రీమేకా వెంకటేశ్వరరావు (పోగోలు గ్రామం) అందుకు రు. 750 విరాళమిచ్చారు. మిగిలిన మొత్తాన్ని గ్రామ పంచాయితీ భరించినది. గ్రామ పంచాయితీ రు. 2,000 ఖర్చుతో పార్కు ఏర్పాటుచేయబడింది. ఈ సందర్భంలో ఒక బహిరంగసభ జరిగింది. స్థానిక స్వపరిపాలన ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ జి. సింహాద్రి అధ్యక్షత వహించారు. శ్రీయార్లగడ్డ రాజబాబయ్య జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

ఎన్.జి.ఓ.ల సంఘ రికగ్నిషన్ సమస్య

అపీలుకు అనుమతిస్తూ సుప్రీంకోర్టు తీర్పు

కొత్తఢిల్లీ, నవంబర్ 30

ఆంధ్రప్రదేశ్ ఎన్. జి. ఓ. ల సంఘపు రికగ్నిషన్‌ను ఉపసంహరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం చేసిన ఉత్తర్వు సక్రమత్వాన్ని ప్రశ్నిస్తూ పెట్టుకొన్న రిట్ పిటీషన్‌ను ఆంధ్రప్రదేశ్ హైకోర్టు త్రోసివేస్తూ ఇచ్చిన తీర్పుపై అపీల్ చేసుకొనడానికి సుప్రీంకోర్టు కాన్‌స్టిట్యూషనల్ బెంచి ప్రత్యేకంగా అనుమతి ఇచ్చినది.

ఈ ఎన్. జి. ఓ. ల సంఘ పక్షాన చేయబడిన ఒక పత్రికా ప్రకటన ప్రభుత్వోద్యోగుల ప్రవర్తనల నిబంధనలకు భంగకరంగా ఉన్నదనిభావిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ సంఘాన్ని గుర్తించుటను ఉపసంహరించుకొన్నది. పౌరులుగా భావప్రకటనా స్వాతంత్ర్యము కలదని భారత రాజ్యాంగం అందరికి ఇస్తున్న ఈ స్వేచ్ఛను ప్రభుత్వోద్యోగుల ప్రవర్తన నిబంధనలు 6, 17, 18, 22 లేకుండా చేస్తున్నవని పిటీషనర్ల వాదన అయివున్నది. రాష్ట్ర హైకోర్టు వీరి రిట్ పిటీషన్‌ను కొట్టివేస్తూ భావ ప్రకటనా స్వాతంత్ర్యపు రాజ్యాంగపు 19వ ప్రకరణ దృష్ట్యా ఒక సంస్థ "పౌరుడు" కాదని అందువల్ల పిటీషనర్లకు ఆ సౌకర్యము లభించడానికి అభిప్రాయపడినది. ఈ సంఘ సభ్యులకు కల భావప్రకటనా స్వాతంత్ర్యం, ప్రభుత్వోద్యోగుల 22వ ప్రవర్తనా నిబంధన భగ్నపరచడంలేదని పేర్కొన్నది. ఈ సంఘపు ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. శ్రీరాములు ఈ సర్వీసు నిబంధనల సక్రమత్వాన్ని మరియు క్విట్ వర్కుడే ఉద్యమంలో పాల్గొనని నాన్ గెజిటెడ్ ఉద్యోగులకు రాష్ట్రప్రభుత్వం ఒక అడ్వాన్సు ఇంక్రిమెంట్ ఇవ్వడాన్ని ప్రశ్నిస్తూ మరో రెండు రిట్ పిటీషన్లు పెట్టుకున్నారు. ప్రభుత్వపు అడ్వాన్సు ఇంక్రిమెంట్ చర్య పక్షపాతంతోకూడుకొన్నదని అందు పేర్కొన్నారు. ఈ సంఘానికి 64 వేల సభ్యత్వం కలదు.

ప్రదేశ్ కాంగ్రెస్‌లో క్రమబద్ధంగా క్రమశిక్షణ ఉల్లంఘన

సూత్రధారి చర్యలను అరికట్టకపోతే కాంగ్రెసు సంస్థకే ముప్పు

(మా ప్రత్యేక విలేఖరి)

హైదరాబాద్, నవం 30

ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలలో నేడు జిల్లా పరిషత్తుల అధ్యక్ష, ఉపాధ్యక్షుల ఎన్నికలు జరుగవలసి యుండెను. కొన్నింటిలో యిదివరకే జరిగియున్నవి. జిల్లా పరిషత్తుల ప్రారంభోత్సవాలను ప్రతి జిల్లాలో ఒక మంత్రిగారు జర్పుట కేర్పాటైన విషయం పాఠకులకు విదితమే. పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ జె.వి. నర్సింగరావు తాను ప్రత్యేకంగా కోరి కరీంనగరం, ఆదిలాబాద్ జిల్లా పరిషత్తులను తమ స్వహస్తాలతో ప్రారంభించుటకు నిర్ణయించుకొనిరి. అటు తరువాత జర్గింది ఆదిలాబాదు సంఘటన. జె.వి. నర్సింగరావు శిష్యులు కాంగ్రెసును ఓడించి స్వామిభక్తిని చాటుకున్నారు. అయితే యిప్పుడు మంత్రి పుంగవులకు ఆదిలాబాద్ వెళ్ళి జిల్లా పరిషత్తును ప్రారంభించుటకు ముఖము చెల్లుటలేదని తెలుస్తున్నది. వారు తమ ఆదిలాబాద్ కార్యక్రమాన్ని మానుకున్నారని వింటున్నాము.

కాంగ్రెసును ఓడించటములో శ్రీ నర్సింగరావుకు తోడ్పడిన అనుయాయులు నిన్ననే హైదరాబాదు చేరుకున్నారు. సాయంకాలం సికింద్రాబాద్‌లోని అన్నం విశ్వనాథరావుగారి తోటలో సమావేశము జరిగినట్టు అతి విశ్వసనీయంగా తెలుస్తున్నది. కొందరు జిల్లా పరిషత్తు సభ్యులను బలిచేసి మంత్రిగారు బైటబడే ప్రయత్నం సాగించగా వారి అనుయాయుల్లోనే తీవ్ర ప్రతిఘటన ప్రారంభమైనట్లు వింటున్నాము.

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషను యొక్క స్థాయీ సంఘ ఎన్నికల్లోను, ఆసిఫ్‌నగర్ ఉప ఎన్నిక సందర్భంలోను, కొండకండ్ల సమితి యెన్నికల్లోను, ఆదిలాబాద్, కరీంనగరం జిల్లా పరిషత్తు యెన్నికల్లోను సాగిన పంథా ఒకే మూసలో తయారైందని చెప్పుట సత్యదూరం కాజాలదు. కాంగ్రెసు రాజకీయాలను సూక్ష్మంగా పరిశీలిస్తున్న వారంతా పై క్రమశిక్షణా రాహిత్య చర్యలసూత్రధారి యెవరో గ్రహించగలరు. కరీంనగరం వ్యవహారాలు యిప్పుడిప్పుడే తెలియవస్తున్నవి.

తెలంగాణా ప్రాంతంలో హద్దులు దాటిపోతున్న క్రమశిక్షణ ఉల్లంఘన దాని ప్రోత్సాహ ప్రోర్బలాలను యిప్పుడైనా అరికట్టకపోతే కాంగ్రెసు శ్రేయస్సుకే భంగమని కాంగ్రెసు వాదులు భావిస్తున్నారు.

రైళ్లలో ప్రసవాలు!

కొత్తఢిల్లీ, నవం 30

రైళ్ళలోను రైల్వే స్టేషన్‌లలోను 1955 నుండి శిశు జననాల సంఖ్య పెరిగిపోతున్నదని నేడు లోకసభలో రైల్వేల ఉపమంత్రి షానవాజ్‌ఖాన్ తెలిపారు.

రామేశ్వర్ శాంతియా వేసిన ప్రశ్నకు జవాబిస్తూ 1955 లో రైళ్ళలో ప్రసవాలు 11 కాగా 1956లో 26 అని 1957 లో 31 అని 1958లో 73 అని 1959లో ఈ సంఖ్య 97 కు పెరిగినదని సూచించారు.

కేరళలో కాంగ్రెస్ ఎన్నికల ఉద్యమం

డిసెంబర్ 7 న మొరార్జీచే ప్రారంభం

ఎర్నాకులం, నవం 30

కేంద్ర ఆర్థిక మంత్రి మొరార్జీ దేశాయి కేరళలో కాంగ్రెస్ ఎన్నికల ఉద్యమాన్ని ప్రారంభిస్తారు. డిసెంబర్ 7 వ తేదీన వీరు కొట్టాయంలో బహిరంగసభలో ప్రసంగించగలరు. కాంగ్రెస్, పి.ఎస్.పి., ముస్లిం లీగు ఐక్య ఫ్రంట్ ఈ ఎన్నికల ఉద్యమాన్ని నిర్వహించగలదు.

దేశ సంరక్షణకు ఉపాధ్యాయులు సంసిద్ధం

హైదరాబాద్, నవం 30

నేటిఉదయం గోపామహాల్ కేంద్ర ప్రాథమిక పాఠశాలలో హయాత్ నగర్ సమితి ఉపాధ్యాయసంఘయాజమాన్యాన జర్గినబహిరంగసభలో ఉపాధ్యాయులు చైనాదురాక్రమణనుండి భారతదేశాన్ని రక్షించుటలో సిద్ధంగా ఉన్నామని తీర్మానం ద్వారా ప్రకటించారు. సమావేశం హైదరాబాద్‌జిల్లా ఉపాధ్యాయసంఘాధ్యక్షులు శ్రీ పి.వి. రామకృష్ణారావు అధ్యక్షతను జరిగినది.

కార్యక్రమారంభమున హయాత్ నగర్ సమితి ఉపాధ్యాయ సంఘమునకు జరిగిన ఎన్నికలలో శ్రీ యస్. రామయ్యఅధ్యక్షుడుగా, శ్రీ సిహెచ్. జార్జి ఉపాధ్యక్షులుగా, శ్రీ బి. రాజగోపాల్ కార్యదర్శిగా, శ్రీ బి. రాములు సంయుక్త కార్యదర్శిగా, శ్రీ పి. మాధవరెడ్డి ట్రెజరర్‌గా ఎన్నికయ్యారు. శ్రీ రామచంద్రరావు, శ్రీ మార్కండేయ, శ్రీ అబుమహమ్మద్, శ్రీ కృష్ణమూర్తి, శ్రీ శేషగిరి, శ్రీ వి. సుబ్బారావు, శ్రీ కె. సూర్యప్రకాశ రావు, శ్రీ ఆగిరెడ్డి, శ్రీ విద్యాసాగర్, శ్రీమతి వి. యస్. సువర్ణ సభ్యులుగా నామినేట్ చేయబడినారు కేంద్రం తరఫున శ్రీ ఎం.ఏ. ఫాజిల్ ఎలక్షన్ నిర్వహించారు.

ఈక్రింది తీర్మానములు ఏకగ్రీవంగా ఆమోదించబడినవి:

1. జిల్లాలలో పనిచేయుచున్న నాన్ మెట్రిక్ ఉపాధ్యాయులను హైస్కూళ్ళు ఉన్న గ్రామాలకు తబాదిలాచేసి అట్టివారికి మెట్రిక్ సాయంకాలపుతరగతులను హైస్కూళ్ళలో యేర్పాటు చేయాలి. ఉత్తీర్ణులుకాని రెండుసంవత్సరముల బేసిక్ ట్రెయినింగ్ ఉపాధ్యాయులకు విద్యాశాఖ మరి రెండు అవకాశములు కలిగించాలి. 2. హైదరాబాద్, సికింద్రాబాద్ నగరములకు సీనియారిటీని బట్టి ఉపాధ్యాయులను తబాదిలాచేయాలి, జంటనగరములలో కొత్తవారి నియామకం జరుగరాదు. 3. హైదరాబాద్ జిల్లాలోని శిక్షణ పొందని మిడిల్ ఉపాధ్యాయి లందరికీ బఢీరాబాద్, మేడ్చల్ బేసిక్ ట్రెయినింగ్ పాఠశాలల్లో వచ్చే సంవత్సరం ట్రెయినింగ్ పొందే అవకాశాన్ని విద్యాశాఖ కలిగించాలి, 4. గ్రామాలలో పనిచేసే ఉపాధ్యాయు లందరికీ సత్వరం ప్రభుత్వం గృహాలను నిర్మించే ఏర్పాటు చేయుట లేక కంపెన్సేటరీ అలవెన్సు మంజూరుచేయుటకు చర్యతీసుకోవాలి. 5. తాలూకా,జిల్లా అసుపత్రులలో ఉపాధ్యాయులకు' వారి కుటుంబాలకు సౌకర్యార్థము ప్రత్యేక "సెల్స్" ఏర్పాటుచేయాలి 6. బేసిక్ ట్రెయినింగ్ ఉపాధ్యాయులకు అదనపువిస్తృతజ్ఞానతలదృష్ట్యా వృత్తి విద్యలఅర్హతను సాంకేతికంగా పరిగణించి ప్రభుత్వం "టెక్నికల్ అలవెన్సు" ను మంజూరుచేయుట ఉచితం 7. ఉపాధ్యాయులసంఖ్యనుపరిగణించకుండా పాఠశాలలలో ప్రధానోపాధ్యాయులకు ప్రత్యేక అలవెన్సును ప్రభుత్వంశాంక్షన్ చేయాలి. 8. సమితి క్లాకులలో పాఠశాలల ఇన్స్పెక్షన్, సాంకేతిక విషయాలు విద్యాశాఖకు ప్రాతినిధ్యము వహించే "ఎజ్యుకేషన్ ఎక్స్‌టెంషన్ ఆఫీసర్" పర్యవేక్షణలో ఉండుట శ్రేయస్కరమని భావింపబడుచున్నది. 9. వికేంద్రీకరణ దృష్ట్యా ఉపాధ్యాయులను తమస్వస్థానములకు సంబంధించిన సమితిక్లాకులకు ట్రాన్స్‌ఫర్ చేయవలెనని కోరబడుతున్నది. 10. రాష్ట్ర ప్రభుత్వోపాధ్యాయ సంఘం ప్రభుత్వానికి నివేదించిన కనీసపు డిమాండ్లు ప్రభుత్వం తక్షణం ఆమోదించాలని కోరబడుచున్నది.

హైద్రాబాద్, వరంగల్ జిల్లా పరిషత్తులకు కాంగ్రెసు విజయం

నెల్లూరు జిల్లా పరిషత్తుకు కూడా కాంగ్రెసు అభ్యర్థులగెలుపు

హైదరాబాద్, నవం 30

ఆంధ్రప్రదేశ్‌లో జిల్లా పరిషత్తుల ఎన్నికలవార్తలు క్రమంగా వస్తున్నాయి. ఇప్పటివరకూ చేరిన అన్ని పరిషత్తు ఎన్నికల వార్తలనుబట్టి కాంగ్రెసు అభ్యర్థులే అధ్యక్ష ఉపాధ్యక్ష ఎన్నికల్లో గెలుస్తున్నారు.

ఒక్క ఆదిలాబాద్ జిల్లా పరిషత్తు వ్యవహారంలో మాత్రం ముఠా రాజకీయాల ఫలితంగా అధికార కాంగ్రెసు అభ్యర్థి ఓడిపోయారు. నేడు హైదరాబాద్, వరంగల్, నెల్లూరు జిల్లా పరిషత్తు ఎన్నికలలో కూడా కాంగ్రెసువారే ఎన్నికైనట్లు ప్రకటించబడింది. వివరాలు ఇవి:

హైదరాబాద్ జిల్లా పరిషత్తు

హైదరాబాదు జిల్లా పరిషత్తు అధ్యక్షుడుగా కాంగ్రెసు అభ్యర్థి డా॥ఎం. ఎన్. లక్ష్మీనరసయ్య (ఎం.ఎల్.ఎ.) ఉపాధ్యక్షుడుగా కూడా కాంగ్రెసు అభ్యర్థి శ్రీ ఎం. భోజరెడ్డి(ఎం.ఎల్.సి.) నేడు ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు.

వీరి పేర్లను రెవెన్యూమంత్రి (శ్రీ కె. వి. రంగారెడ్డి ప్రతిపాదించగా పి. డబ్ల్యు.డి. మంత్రి) శ్రీ జె.వి. నరసింగరావు బలపరిచారు.

హైదరాబాద్ జిల్లా కలెక్టరు డిటియా ఎన్నికల్ని నిర్వహించారు.

వరంగల్ జిల్లా పరిషత్తు

వరంగల్ జిల్లా పరిషత్తు ప్రత్యేక సమావేశం యీవేళ జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగి కాంగ్రెసు అభ్యర్థి శ్రీ ఇ. వెంకట్రామ నర్సయ్య అధ్యక్షుడుగా ఎన్నికైనట్లు ప్రకటించబడింది.

కమ్యూనిస్టు ప్రత్యర్థి శ్రీ జి.గోపాల్ రెడ్డి ఓడిపోయారు.

ఉపాధ్యక్షుడుగా కూడా కాంగ్రెసు అభ్యర్థి శ్రీ పి ధర్మారెడ్డి ఎన్నికయ్యారు,

నెల్లూరు జిల్లా పరిషత్తు

నెల్లూరు జిల్లా పరిషత్తు ప్రత్యేక సమావేశం యీవేళ జరిగినప్పుడు పరిషత్తు అధ్యక్షుడుగా శ్రీ ఎన్. వెంచురామానాయుడు (కాం), ఉపాధ్యక్షుడుగా శ్రీ కె. చంద్రశేఖరరెడ్డి (కాం) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

కర్నూలు జిల్లా పరిషత్తు

కర్నూలు, నవం 30: కర్నూలు జిల్లా పరిషత్తుకు అధ్యక్షుడు శ్రీ కె. విజయభాస్కరరెడ్డి, ఎం.ఎల్.ఏ. కాం, ఉపాధ్యక్షుడుగా శ్రీ మద్దూరు సుబ్బారెడ్డి కాం, నేడికడ జరిగిన ప్రత్యేక సమావేశంలో ఎన్నుకోబడినారు.

స్వతంత్రపార్టీ ప్రధాన కార్యదర్శి

శ్రీ ఎస్. వై. కృష్ణస్వామి మద్రాసు నుండి 30 వ తేదీన హైదరాబాద్ వచ్చారు. డిసెంబర్ 8 నుండి జరిగే కేంద్ర - జనరల్ కౌన్సిల్ సమావేశాలకు ఇతర స్వతంత్ర పార్టీ నాయకులంతా కూడా వస్తారనీ 10వ తేదీన రాజాజీ ప్రసంగిస్తారనీ ప్రకటించారు.

తెలంగాణా ఉపాధ్యాయుల కనీసపు డిమాండ్లు

ఆమోదించాలని ముఖ్యమంత్రికి టెలిగ్రాములు

హైదరాబాదు, నవం 30

అపరిష్కృతంగాయున్న ప్రభుత్వోపాధ్యాయ సంఘపు కనీసపు డిమాండ్లను ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి గారు వెంటనే ఆమోదించి, వేలాది తెలంగాణా ఉపాధ్యాయులలోని ఆసంతృప్తిని తొలగించాలని కోరుతూ తెలంగాణా జిల్లాలన్నిటినుండి టెలిగ్రాములు పంపబడినవి. టెలిగ్రాములు ప్రతులు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి కూడపంపబడినవి.తెలంగాణాఉపాధ్యాయులకుపూర్వంశిక్షణాసౌకర్యాలు,తగు యోగ్యతలు పొందుటకు అవకాశం లేని వేలాది ఉపాధ్యాయులు క్రొత్త స్కేళ్ళ లాభాన్ని పొందలేకపోవడం, ఆంధ్రస్కేళ్ళతో తెలంగాణా స్కేళ్లు సమీకరణ చేయడంలో తెలంగాణా ఉపాధ్యాయుల కన్యాయం జరుగడం యిత్యాది విషయాలు కొలదిరోజుల క్రితం ముఖ్యమంత్రి దృష్టికి అప్పటి ప్రభుత్వోపాధ్యాయ సంఘాధ్యక్షులు శ్రీ వి. పి. రాఘవాచారి, ముఖ్యమంత్రితో కిరిగిన ప్రత్యేక ఇంటర్వ్యూలో స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి సానుభూతితో డిమాండ్లను విన్నారు కాని యింతమట్టుకు తమ నిర్ణయాలు ప్రకటింపకపోవడం ఆశాభంగం కలిగించింది. శ్రీ సంజీవరెడ్డిగారు భారత జాతీయ కాంగ్రెసు అధ్యక్షపదవి అలంకరించే లోపుల, ప్రభుత్వోపాధ్యాయ సంఘ డిమాండ్లను ఆమోదించి, వారి కృతజ్ఞతను పొందగలరనియు, ఆల్టో ఎన్. జి. ఓ. సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ.శ్రీరాముల సస్పెన్షనుకూడ ఉద్యోగులలో సుహృద్భావము కలిగింపబడుటకు ముఖ్యమంత్రి రద్దుచేస్తారని రాష్ట్ర ఉద్యోగులలో భావింపబడుచున్నది.

సిద్ధమకరధ్వజమాత్రలు

వీనియందు బంగార మధికముగా కలియును. కావున క్షయ, దగ్గు ఆయాసము, అతిమూత్రము, మధుమేహము, శుక్లస్రవము, నపుంసకత్వము మొదలగు వ్య

నెహ్రూను బలపరచాలి

శ్రీ కె. యం. మున్షీ అభ్యర్థన

బొంబాయి, నవం 29

చైనీస్ దురాక్రమణను ఎదుర్కొనడంలో ప్రధాని నెహ్రూను దేశ ప్రజలు అన్ని విధాలా బలపరచాలని జాతి రక్షణకు అవసరమైన త్యాగాల చేయాలని స్వతంత్రపార్టీ నాయకుడు కె. ఎమ్. మున్షీ ఒక ప్రకటన చేశారు.

పోయిన యౌవనము

మరియు ఆరోగ్యమును సంపాదించి మళ్ళీ తమ జీవితానందమును, యోగ్యతను సంపాదించుకొనుటకు నేడే సుప్రసిద్ధ డాక్టరు చౌహాన్ గారితో వెంటనే సంప్రదించండి. డాక్టర్ గారు తమ 40 సంవత్సరాల దివ్యానుభవముతో నిరాశచెందిన వేలకొలది యువకులకు జీవించడానికి ఇచ్చును,ఉత్సాహాన్ని కలుగజేశారు. ఈ సువర్ణావకాశమువల్ల లాభముపొందండి. స్త్రీ పురుషులకు ఉన్న గుప్త వ్యాధులను గూడా నమ్మకంగా బాగుచేశారు.

సంప్రదింపులకు సమయాలు:
ఉ॥ 8 గం॥ నుంచి రాత్రి 8 వరకు
కుల్దీప్ మెడికల్ హాల్,
నాంపల్లిచమన్,పబ్లిక్ గార్డెన్ రోడ్
హైద్రాబాదు.

కావలెను

1-1-1960 నుండి పని చేయుటకు నిపుణుడు, అనుభవము గల స్టెనోగ్రాఫర్ కావలెను.

ఇంగ్లీషులో మంచి భాషాజ్ఞానము కలిగి, గ్రాడ్యుయేట్ అయివుండవలెను.

వేతనపుస్కేలు: రు. 100-5-150. నెలకు రు. 15/- ప్రత్యేక అలవెన్సు ఇవ్వబడును.

దరఖాస్తులు:-

జనరల్ సెక్రెటరి
ఆంధ్రప్రదేశ్
కాంగ్రెస్ కమిటి, గాంధిభవన్,
హైదరాబాద్.

ప్రకటన

తాలూకా చేవెళ్ళ సర్దార్ నగర్ గ్రామంలో నాకు హక్కుగల ఇల్లు నెం. 4-38 గలది నా అత్తగారు బిక్కుమళ్ళ సముద్రమ్మ అమ్ముటకు ప్రయత్నిస్తున్నట్లు తెలియుచున్నది. అట్టి ఇల్లును యెవరైనను కొనుటకు, రహన్ పెట్టుకొనుటకు నా అనుమతి లేనిది చెల్లనేరదని ఇందుమూలముగా తెలియజేయుచున్నాను.

ఇట్లు
బిక్కుమళ్ళ మీనాక్షమ్మ,
జౌజె లింగయ్య,
నివాసము: సర్దార్ నగర్.

ఈ సంవత్సరమునకు
ఉత్తమ చిత్రము
జెమినీస్



సైగల్ (హిందీ)
తా: దిలీప్‌కుమార్, వైజయంతిమాల, జానీవాకర్.
జమ్‌ఖుచ్ హైదరాబాదు.
అజంతా సికింద్రాబాదు.
ప్రతి రోజు 2 ఆటలు:
6-15 మరియు 9-30 గం॥
అశోక్- నిజామాబాద్
లిబర్టీ- నాందేడ్
విజయ- లాతూర్
(Bahar)

వికారి సం॥ మార్గశిర శు॥ పాడ్యమి ప 10-27 జ్యేష్ఠ ప 3-8
రా వ: 10-9 నుండి 11-33 వరకు
(శాలివాహన శకము 10-9-1881)
1959 డిసెంబరు 1 మంగళవారము

మేలు చేకూర్చు అధికారం

"దిక్కులేని ప్రజలకు మీ అధికారము ద్వారా ప్రత్యక్ష లాభము చేకూరనప్పుడు మీకు చేకూరిన అధికారము మేలు చేకూర్చునట్టిది కాదని ఋజువైనట్లు యెంచబడును. దుర్బలుడై అంగవైకల్యముతోనున్న బిడ్డనే తల్లి మిక్కిలి ప్రేమించునట్లు అందరికంటే యెక్కువ బాధలనుభవించుచూ అధములుగానున్న ప్రజలకే మీరు యెక్కువగా సేవ చేయవలెను."

--- వినోబా

గోలకొండ
పత్రిక

ఫోన్. నెం. 3280

1959 డిసెంబరు 1
మంగళవారము

లోకసభలో చైనా దురాక్రమణపై చర్చ

లోకసభలో భారత సరిహద్దులపైన చైనా గావించిన దురాక్రమణ మీద సమగ్రమైన చర్చ జరిగినది; భారత దేశపు సరిహద్దులను కాపాడవలసిన ఆవశ్యకతనుగూర్చి యేకగ్రీవముగా ఉద్ఘాటించుట జరిగినదని చెప్పవచ్చును. కొందరు ప్రతిపక్ష సభ్యులు యీ సందర్భమున కొంత ఉద్రేకమును ప్రకటించినారు. ఆచార్య కృపలాని, అశోక్ మెహతా ప్రభృతులైన వారు, యీవిధముగా ఉద్రేకపడినవారిలో పేర్కొనదగియున్నారు. ఉద్రేకాలవలన వ్యవహారాలు జరుగజాలవు. వాస్తవికదృక్పథముతో పరిస్థితిని యెదుర్కొనవలసి యుండును. శ్రీ అశోక్ మెహతా, ఆచార్య కృపలాని ప్రభృతుల విమర్శలకు భారత ప్రధాని శ్రీ జవహర్ లాల్ నెహ్రూ మిక్కిలి వివరముగా, అత్యంత యుక్తియుక్తముగా సమాధానము యిచ్చినారు. శ్రీ నెహ్రూ అనుసరించిన విధానము సరవి విధాల సమంజసమైనదని యీ చర్చ వెల్లడి చేయుచున్నది. లోకసభ భారత ప్రభుత్వ విధానమును ఆమోదించుచు తీర్మానించినది.

చైనా దురాక్రమణ అత్యంత ద్రోహపూరితమైనది. ఈ విషయమై పలుమారులు భారత ప్రధాని తమ ప్రసంగాలలో ఉద్ఘాటించియున్నారు. ఈ సందర్భములో, యేవో అంతర్జాతీయ రాజకీయ నినాదాలను, సిద్ధాంతాలను మూర్ఖముగా పట్టుకొని ప్రాకులాడుచు, చైనా దురాక్రమణనుస్పష్టముగా గుర్తించక, అయోమయావస్థలో నుండి, భారత సరిహద్దుల రక్షణ కొరకు ప్రభుత్వము అవలంబించుచున్న విధానమును అసందిగ్ధముగా బలపరచక పోవుట జాతికి, దేశానికి ద్రోహకరమైన సంగతి. ఈ విధముగా ఆలోచించుచున్న వారు దేశద్రోహులని చెప్పుటలో యెటువంటి సందేహము లేదు. ఈ విధమైన శక్తులను గూర్చి జాగ్రత్త వహించవలెనని పార్లమెంటులో కొందరు సభ్యులు చేసిన హెచ్చరిక గమనించ దగియున్నది. పరాయి దేశము మన పొలిమేరలమీద దురాక్రమణ చేయుచున్న సందర్భాలలో అటువంటి పరాయి దేశముమీద అభిమానము కలిగియుండు మనస్తత్వము విద్రోహకరమైనది. ప్రభుత్వము యీవిషయమై జాగ్రత్త వహించి అవసరమైన కట్టుదిట్టాలను గావించవలసి యుండును, ఈ విధమైన తరుణములో జాతి యంతయును యేకకంఠముగా మాట్లాడి, దేశరక్షణకు సర్వదా సంసిద్ధముగా నుండవలసి యుండునని శ్రీ నెహ్రూ చేసిన ఉద్ఘాటన మిక్కిలి సమంజసమైనది.

శ్రీ నెహ్రూ తమ ప్రసంగములో అన్నివిషయాలను అరటిపండొలిచినట్లు చక్కగా వివరించియున్నారు. సిక్కిం, నేపాలు, భూటాన్‌ల మీద యేమైన దురాక్రమణ జరిగినచో, అది భారతదేశము మీద దురాక్రమణగా భావించుట జరుగగలదని సకాలములో శ్రీజవహర్ లాల్ నెహ్రూ నొక్కి చెప్పి, తమవిధానమును వెల్లడి చేసియున్నారు. నేపాల్ ప్రధానమంత్రి త్వరలో ఢిల్లీకి రానున్నారు. ఆ సందర్భమున యీ సమస్యల నన్నింటిని చర్చించి తగు నిర్ణయాలు తీసికొనుట జరుగగలదు. శ్రీనెహ్రూ తమ ప్రసంగములో చైనా తన దురాక్రమణను ఉపసంహరించి, సైన్యాలను మరలించుకొనవలెననియు, ఉభయ ప్రధాన మంత్రుల మధ్య సంప్రదింపులకు ముందు, భారత ప్రభుత్వము యీమధ్య చైనాకు పంపిన సమాధానములో చేసిన సూచనలు ఆమోదించ బడవలెననియు తెలిపియున్నారు. ఉభయదేశాల మధ్య సంప్రదింపులకు యిది అత్యంత ఆవశ్యకమైన ప్రాతిపదిక. ఒక ప్రాతిపదికను మొదలే నిర్ణయించుట జరుగనిచో చర్చలవలన సంప్రదింపులవలన యెటువంటి ప్రయోజనము కలుగజాలదు.

చరిత్రను పరిశీలించినప్పుడు, బలముకలిగిన సందర్భాలలో చైనా సర్వదా విస్తరణ విధానమును అవలంబించినదని శ్రీ నెహ్రూ వివరించినారు. ఈనాడు చైనాలోని పారిశ్రామిక వ్యాప్తి మొదలైన కార్యకలాపాలను గమనించినప్పుడు, చైనా విస్తరణ కాంక్షలనుగూర్చి పొరుగు దేశాలు జాగరూకతతో నుండవలసిన ఆవశ్యకత స్పష్టమగుచున్నది. ఈ మధ్య చైనా గావించిన దురాక్రమణలు యీ సత్యమునుమరొకసారి ఋజువుచేయుచున్నవి. రేపు యేమి జరుగునో తెలియదు. అన్ని పరిస్థితులను యెదుర్కొనుటకు మనము సర్వదా సంసిద్ధముగా నుండవలెననియు మన దేశముపట్ల మన కర్తవ్యమును నిర్వహించుటకు సంసిద్ధముగా నుండవలెనని శ్రీ నెహ్రూ చేసిన ఉద్బోధ దేశీయులు గమనించవలెను.

ప్రేలుడు ప్రమాదం మృతుల సంఖ్య 30కి పెరుగుదల

అసన్‌సోల్, నవంబరు 30

జమూరియా బజారులో నిన్న జరిగిన ప్రేలుడు ప్రమాదమందు మృతుల సంఖ్య యీఉదయానికి 30కి పెరిగింది. వీరిలో 7 గురు ప్రేలుడు స్థలంలోనే మరణించారు, మిగిలిన 23 మంది ఆసుపత్రులో చనిపోయారు.

చైనా దురుద్దేశాలు బట్టబయలౌతున్నవి

భారతప్రభుత్వం సమర్థంగా వ్యవహరించాలని శ్రీ ఎన్. జి. గోరే

ఆదిలాబాద్, నవంబర్ 29

ఇండోనీషియాలో చైనీయుల ప్రవర్తన, మన దేశంపట్ల వారు అనుసరిస్తున్న విధానం ఆసియాలోని కమ్యూనిస్టేతర పార్టీలకు గల అనుమానాలను బలపరచి చైనా దురుద్దేశాలను వ్యక్తం చేస్తున్నాయని పి. ఎస్. పి. ప్రధాన కార్యదర్శి ఎన్.జి. గోరే అన్నారు.

ముప్పదివేల భూములులేని వ్యవసాయదారుల సత్యాగ్రహుల దండుకు నాయకత్వం వహిస్తూ సౌరాష్ట్రలోని పర్డికి వెళ్ళుతున్న శ్రీ గోరే అన్నిపద్ధతులద్వారా కమ్యూనిజాన్ని ఇతర దేశాలకు వ్యాపింపచేసే పాత విధానాలను చైనా అనుసరిస్తున్నట్లు దాని ఇటీవలి ప్రవర్తన స్పష్టపరుస్తున్నదని పత్రికా ప్రతినిధులకు సూచించారు.

భారత ప్రభుత్వం చైనా రాజ్యవిస్తరణ కాంక్షను గమనించి జాగ్రత్త పడాలని ప్రతిపక్షాలు భారత ప్రభుత్వాన్ని పదేపదే దీనినిగూర్చే హెచ్చరిస్తున్నాయని ఐతే ప్రజాసోషలిస్టు పార్టీ ప్రభుత్వం ఇంతకాలంనుండి అనుసరిస్తున్న తటస్థ విధానాన్ని వదలుకొమ్మనడం లేదని సమర్థంగా ఈ చైనీస్ వ్యవహారంలో ప్రవర్తించాలని కాంక్షిస్తున్నదని ప్రకటించారు.

పోలీసు సిబ్బందికి మంచి వసతులు

రాష్ట్రాలకు కేంద్రం ఋణాలు

న్యూఢిల్లీ, నవంబర్ 30

పోలీసు సిబ్బందికి మంచి వసతులు ఏర్పాటు చేయడానికి వీలుగా గత మూడేళ్ళలో కేంద్ర ప్రభుత్వం వివిధ రాష్ట్రాలకు రు. 6.29 కోట్లు అడ్వాన్సులు ఇచ్చింది.

నడుస్తున్న సంవత్సరపు బడ్జెటులో కూడా రు. 3 కోట్లు ఇందునిమిత్తం కేటాయించబడింది. రాష్ట్రాల అవసరాలనుబట్టి వాటి కీమొత్తాన్ని పంపకం చేయడం జరుగుతుంది. రాష్ట్రప్రభుత్వాలు స్వంత బడ్జెటులోంచి ఈ పథకాలకు నూటికి 50 వంతులు ఖర్చుపెట్టే పద్ధతిలోనే మిగతా 50 వంతులు భారత ప్రభుత్వం ఇదివరకు ఋణంగా ఇస్తూఉండేది. దరిమిలాను కేంద్రం యీ నిబంధనను సడలించింది.

రాష్ట్ర ప్రభుత్వాలు తమకు మంజూరుఅయిన ఋణాలను 20సాలు సరి సమాన వాయిదాలలో తీర్చవలసి ఉంటుంది. ఋణం అందిన తర్వాత 5 ఏళ్ళకు మొదటి వాయిదా చెల్లించాలి. 1956-57 నుంచి 1958-59 వరకు వివిధ రాష్ట్రాలకు అందజేసిన ఋణాల మొత్తాలుచూస్తే, అన్ని రాష్ట్రాలకన్నా మద్రాసుకు ఎక్కువ ఋణం (106 లక్షల రూ. పైచిల్కు) ముట్టినట్లు ఆ తర్వాత వెల్డ్ మొత్తం (రు. 97 లక్షలు) ఉత్తరప్రదేశ్‌కు ముట్టినట్లు తేలుతుంది.

మిగతా రాష్ట్రాలకు ఇచ్చిన మొత్తాలు ఇవి:- పశ్చిమ బెంగాలు రు. 70 లక్షలు, బొంబాయి రు. 63 లక్షలు, ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా, సుమారు వెరి రు. 58 లక్షలు, మధ్యప్రదేశ్ రు. 38 లక్షలు, కేరళ రు. 34 లక్షలు, అస్సాం రు. 21 లక్షలు, మైసూరు రు. 33 లక్షలు, బీహారు 3 లక్షలు, పంజాబు రు. 15 లక్షలు, రాజస్థాన్‌కు 21 లక్షలు,జమ్ముకాశ్మీర్ రు 9 లక్షలు

విదేశపుస్తకాలకు చవుక ప్రతులు

న్యూఢిల్లీ, నవం 30

శాస్త్ర, సాంకేతిక విషయాలూ, ఇతిహాసాది శాస్త్రాలూ, సాంఘిక శాస్త్రాలూ - వీటికి సంబంధించిన విదేశ పుస్తకాల చవుక ప్రతులను భారత విద్యార్థులకు అందజేయాలని ప్రభుత్వం తలపెట్టిన మాట వాస్తవమేనా అనిరాజ్యసభలో అడిగినప్రశ్నకు అవును అని కేంద్ర విద్యామంత్రి, డా॥ కె. ఎల్. శ్రీ మాలి సమాధానం చెప్పారు.

విశ్వవిద్యాలయాలకూ, కళాశాలలకూ అవసరమయ్యే విదేశ సాంకేతిక పుస్తకాల, తదితర పుస్తకాల చవుక ముద్రణలువేయవలసిందని విశ్వవిద్యాలయ గ్రాంటుల సంస్థ భారత ప్రచురణ సంస్థలను పోత్సహిస్తుందనీ, వాటి తాలూకు పుస్తకాలు కనీసం యిన్ని అమ్ముడు పోతాయన్న హామీని ఇవ్వడానికి కూడా ఆ సంస్థ సుముఖంగా ఉందనీ డాక్టర్ శ్రీ మాలి అన్నారు. ఈపథకం వివరాలు యింకా రూపొందించ బడుతున్నాయట.

బరౌనీలో చమురుశుద్ధి కర్మాగారం

భారత, సోవియట్ దేశాల ఒప్పందం

న్యూఢిల్లీ, నవంబరు 30

బీహారులో బరౌనీవద్ద చమురుశుద్ధి కర్మాగారం స్థాపనకు భారత - సోవియట్ రష్యా దేశాలమధ్య కుదిరిన ఒప్పందం ప్రధానాంశాలను కేంద్ర చమురు, గనుల శాఖామంత్రి, శ్రీ కె. డి. మాలవీయ రాజ్యసభలో శ్రీ వి-కె ఛాగే అడిగిన ప్రశ్నకు సమాధానముగా వివరించారు,

1959 సెప్టెంబరు 28వ తేదీన ఒప్పందంపై సంతకాలు జరిగాయి. పరిశోధనలు సాగించడానికీ, ప్రాజెక్టునిపేదిక నమూనాలూ తయారు చేయడానికీ, యంత్రసామగ్రి సరఫరా చేయడానికీ, సాంకేతిక సహాయాన్ని అందజేయడానికీ, శుద్ధికర్మాగారానికినమూనాలు రూపొందించడం, నిర్మాణం, నిర్వహణ- యీ విషయాలలో సోవియట్ రష్యాలోనూ, భారతదేశంలోనూ భారతీయ నిపుణులకు శిక్షణ యివ్వడానికీ యీ ఒప్పందం క్రింద సోవియెట్ యూనియన్ బాధ్యత వహిస్తుందని ఆయన తన సమాధానంలో పేర్కొన్నారు.

సోవియట్ రష్యా ప్రభుత్వంపాలుకు 2న్నర శాతం వడ్డీపై 10 కోట్ల రూబుల్సు అప్పు యిచ్చిందనీ యింకా అవసరం కాగల మొత్తాన్ని తృతీయ ప్రణాళిక పథకాల క్రింద ఆ ప్రభుత్వం అప్పుగా యివ్వగలదనీ, యీ అప్పును 12 సమాన సాలుసరి వాయిదాలలోతీర్చాలనికూడా ఆయన వివరించారు.

64 పౌన్ల బరువుగల ఉల్క

యాకుట్స్క్-(సైబీరియా), నవం 30

యకూతియాలోని ఎల్గానదీ ప్రాంతంలో 28.8 కిలోగ్రాముల (64 పౌన్లు) బరువుగల ఉల్కఒకటి కనుగొనబడింది. 20 మీటర్లలోతునుండి తీయబడిన ఇనుకలో యిది కనబడింది.

ఆ ఉల్కలో 60 శాతం ఇనుము, 10 శాతం నికెల్, 3 శాతం అల్యూమినియం ఉన్నట్లు ప్రాథమిక పరిశోధనలవల్ల వెల్లడయింది.

"ఎల్గా" అనిపేరు పెట్టబడిన యీ ఉల్క యిప్పుడు మగదన్ ఖనిజ పరిశోధనా సంస్థలో ఉంచబడింది.అక్కడ దానిపైన యింకా పరిశోధనలు జరుగుతున్నాయి.

దేశప్రజలుఅజాగ్రత్తగా ఉండరాదు

ప్రధాని నెహ్రూ సలహా

గుర్‌గామ్, నవం 29

చైనీస్ సరిహద్దుదాడుల ప్రమాదాన్ని గ్రహించి దేశప్రజలు జాగరూకత వహించాలని ప్రధాని నెహ్రూ నేడు కోరారు.

ద్రోణాచార్య సనాతన కళాశాల స్నాతకోత్సవ ప్రసంగంలో ప్రధాని నెహ్రూ బాహ్య శత్రువుతోపాటు ఆంతరంగిక బలహీనతలపట్లగూడాఇప్పుడు మత్తులై ఉండాలనిలేనిచోసమాజంలోని చెడువర్గాలు పైకివచ్చి ప్రాబల్యాన్ని వహిస్తాయని హెచ్చరించాలని పేర్కొన్నారు.

దేశాన్ని పారిశ్రామికంచేసే క్రమశిక్షణతో సహకార పద్ధతులపై అభివృద్ధి చేసుకోవాలని సలహా ఇచ్చారు.

విజయవాడకు నీటి యెద్దడి ప్రమాదం

తొలగించేందుకు స్పెషలాఫీసర్ కృషి

విజయవాడ, నవం 30

ఈమారు వేసవికాలంలో విజయవాడకు నీటి ఇబ్బంది కలుగకుండా చూసేందుకు స్పెషలాఫీసర్ శ్రీ అజిత్‌సింగ్ ఇప్పటినుండే శ్రద్ధతీసుకుంటున్నారు. నగరానికి ఎంతనీరు అవసరం, ఎంత సప్లయి అవుతున్నదీ వివరాలన్నీ ఆయన సేకరిస్తున్నారు. మొట్టమొదటనీటి సప్లయి అవకాశానికి మించి యిప్పుడు వాడకం పెరిగింది. దీనితో నీటిసప్లయి వ్యవహారం అసంతృప్తికరంగా తయారవుతున్నది.

రెండేళ్ళక్రితం కూడా విజయవాడకు నీటియెద్దడి సంభవించి ఉంది.

జీవనది కృష్ణానది ప్రక్కనే ఉన్న విజయవాడకు నీటి కొరత చాలా విచిత్రాంశం.

చైనా కన్సులేట్ ఉద్యోగినే తీసుకుపోయి దౌర్జన్యం జరిపారట

అమెరికా ఆరోపణ అసలు నిజాన్ని తల్లక్రిందులుచేసినట్లు పెకింగ్‌లో అధికారి ప్రకటన

పెకింగ్, నవం 30

బొంబాయిలోని అమెరికా కన్సులేట్ ఉద్యోగులు చైనా కన్సులేట్ ఉద్యోగిని బలవంతాన కొంపోయి బెదిరించి ఒక ప్రకటనమీద సంతకం తీసుకున్నారని ఆరోపిస్తూ చైనా విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు గతరాత్రి ఒక ప్రకటనను విలేఖరులకు అందజేశాడు. ఇది గురువారంనాడు జరిగిందట.

శుక్రవారం నాడు అమెరికా కన్సులేట్ ఉద్యోగియే చైనా కన్సులేట్‌కు కొంపోబడి దౌర్జన్యానికి గురైనట్లు కావించబడిన ప్రకటన అసత్యమని యీ చైనా అధికారి తన ప్రకటనలో పేర్కొన్నాడు, అసలు సంఘటనను తల్లక్రిందులు చేసి ఎదుటివారిపై నేరం ఆరోపించేందుకు అమెరికా ప్రకటన ఉద్దేశించ బడినట్లుకూడా చైనా అధికారి అన్నాడు.

న్యూఢిల్లీలోని అమెరికా రాయబార కార్యాలయంవారు ఒక ప్రకటన చేస్తూ చాంగ్‌చెన్ యు అనే ఒక చైనా కాన్సులేట్ ఉద్యోగి తాను చైనాలో ఉండదలచడం లేదని ప్రకటన చేసినట్లు తెలిపారు. అయితే యీ ప్రకటన బలవంతాన చేకొనబడినట్లు చైనా అధికారి ఆరోపించాడు. చాంగ్‌చెన్ యును అమెరికా కన్సులేట్‌లో బంధిస్తే ఆ మరునాడు ఆతడు తప్పించుకు బయటపడ్డాడనీ ఆతనివెంట ఒక అమెరికన్ ఉద్యోగి చాకు పుచ్చుకొని వెంటబడగా చైనా ఉద్యోగి చూసి ఆపి భారత పోలీసులకు తెలిపాడనీ చైనా అధికారి ప్రకటనలో ఉంది.

పాలధర పెంచాలని సరఫరాదార్ల నిర్ణయం

హైద్రాబాద్, నవం 30

ప్రస్తుతం రూపాయికి శేరుంబావు చొప్పున అమ్మబడుతున్న పాలు- హైద్రాబాద్ నగరానికి పాలను సరఫరా చేసేవారు నిన్నటి సమావేశంలో గైకొన్న నిర్ణయం అమలు జరిగితే- యికముందు రూపాయికి శేరు చొప్పున అమ్మబడుతాయి.

పాల విక్రేతలు ఒక తీర్మానంలో ఉభయ నగరాలకు పాలను సరఫరా చేసే పథకాన్ని రూపొందించే విషయమై ప్రభుత్వం తమను సంప్రతించాలని కోరారు.

ఉభయ నగరాలకు సక్రమంగా పాల సరఫరా జరిగేటట్లు చూడడానికి శ్రీ ఆర్. నర్సయ్య అధ్యక్షుడుగా, శ్రీ సి,రాజయ్య ప్రధానకార్యదర్శిగా, శ్రీ ఎ. సర్వయ్య సంయుక్త కార్యదర్శిగా, శ్రీ ఈశ్వరరెడ్డి కోశాధిపతిగా ఒక అడ్‌హాక్ కమిటీ ఏర్పడింది.

మంత్రి-కార్యదర్శుల మధ్య సంబంధాలు

నియమాల్ని రూపొందించే విషయమై ప్రభుత్వ పరిశీలన

న్యూఢిల్లీ, నవం 30

హోం వ్యవహారాల మంత్రి శ్రీ వి. ఎన్. దాతార్ నేడు రాజ్యసభలో ఒక ప్రశ్నకు జవాబిస్తూ మంత్రికి, కార్యదర్శికిమధ్య సంబంధాన్ని క్రమపరుస్తూ కొన్ని నియమాలను రూపొందించే ప్రశ్న ప్రస్తుతం ప్రభుత్వ పరిశీలనలో ఉన్నదన్నారు.

జీవిత భీమా కార్పొరేషన్-ముందాల్ వ్యవహారంలో యీ ప్రశ్న ఉత్పన్నమయినదనీ, యింకా పరిశీలనలో ఉన్నదనీ ఆయనన్నారు. ప్రస్తుతం చాల రహస్యంగాఉండే సాంప్రదాయాల ప్రకారం యీ సంబంధాలు కొనసాగుతున్నవి.

మంత్రి ప్రకటన ఆశ్చర్యకరంగా ఉందని శ్రీ వి. కె. ఛాగే అన్నారు.

మంత్రీ, కార్యదర్శిమధ్య సంబంధాలు సాధారణంగా సంతృప్తి కరంగానే ఉంటాయనీ, అప్పుడప్పుడు మాత్రమే అవి పార్లమెంటు ముందుకు వస్తాయనీ అధ్యక్షుడు అన్నారు.

మంత్రులే ఎప్పుడూ పార్లమెంటుకు బాధ్యులని శ్రీ దాతార్ అన్నారు.

బ్రహ్మాండమైన దూరదర్శిని నిర్మాణం

లెనిన్‌గ్రాడ్, నవం 30

సోవియట్ దేశంలో 1,300 మిల్లీమీటర్ల వ్యాసరేఖగల ఒక బ్రహ్మాండమైన దూరదర్శిని నిర్మాణం పూర్తయింది. ప్రపంచంలో కాలిఫోర్నియాలోని పలొమార్ నక్షత్ర వేధశాలలో ఉన్న దూరదర్శిని తర్వాత దీని దే ద్వితీయ స్థానం.

ఒకే తడవ ఆకాశంలోని పెద్ద మండలాలను పరిశీలించడానికి ఇది ఉపయోగ పడుతుంది.

పదవుల్లోని కాంగ్రెసువాదులపైఫిర్యాదులు

విచారణకు సంస్థాగతంగా ఉన్నతాధికార ట్రిబ్యునల్ ఏర్పాటు చేయాలని ఒక సూచన

న్యూఢిల్లీ, నవం 30

అధికార పదవుల్లోఉన్న కాంగ్రెసువారిపై ఫిర్యాదుల్ని గూర్చి విచారించేందుకు ప్రత్యేకం నిష్పాక్షిక కాంగ్రెసు ప్రముఖులతో కూడినసంస్థాగత ట్రిబ్యునల్‌ను నియమించాలని కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ కమిటీ ఒకటి సిఫార్సు చేసింది. ఈ ట్రిబ్యునల్ నిర్ణయాలు అంతిమ నిర్ణయాలుగా పరిగణించబడాలనీ బాధ్యతాయుత వర్గాలద్వారా వచ్చిన ఫిర్యాదుల్నే చేపట్టాలనీ యీ కమిటీ పేర్కొన్నది.

ప్రస్తుతం కాంగ్రెసు వారికి సరైన కార్యక్రమం ఉద్యమంఅంటూ ఏమీ లేనందున చిన్న చిన్న విద్వేషాలకు లోనవుతున్నారు కాబట్టి కాంగ్రెసువారులకు చేతినిండా పనిఉండే ఉద్యమాన్ని దేన్నయినా ఆలోచించాలని మరో కమిటీ సూచించింది. ప్రతి గ్రామంలోను ప్రతి కుటుంబానికీ వారానికి వంద గంటల పనిచూపే ఉద్యమం ఏదైనాఉంటే దేశం బాగుపడుతుందని యీ కమిటీ అభిప్రాయపడింది.

ఈ రెండు కమిటీల నివేదికలూ పరిశీలనకై కాంగ్రెసు సంస్థకు పంపబడుతాయి.

మొదటి కమిటీ కన్వీనర్ శ్రీరాంజీ ఖాయ్ పంచాయతులకు స్థానిక సంస్థలకు క్రియాశీల సభ్యులను మాత్రమే పోటీకి అర్హులుగా ప్రకటించాలనీ ఈ పంచాయతులు స్థానిక సంస్థల్లో సక్రమంగా పనిచేసిన వారినే శాసనసభలకు అభ్యర్థులుగా నిలుపాలనీ మునుపు శాసనసభ్యులుగా పేరెన్నికగన్న వారినే పార్లమెంటుకు పోటీ చేయనివ్వాలనీకూడా యీ కమిటీ సూచనలు చేసింది. ఎంతో ప్రధానులైన వారనుకుంటేతప్ప శాసనసభలకు లోకసభకు 60 సంవత్సరాలు పైబడిన వారిని అభ్యర్థులుగా నిలుపరాదని కూడా సూచించబడింది.

రెండో కమిటీకి కన్వీనర్ శ్రీ ఎస్. ఎన్. మిశ్రా. రాజకీయ, సామాజికాభివృద్ధి రంగాల్లో 60 వేల మంది కాంగ్రెసు కార్యకర్తలకు తరిఫీదు నివ్వాలనీ ప్రతిమండలానికీముగ్గురైనా ఇట్టి సుశిక్షిత కార్యకర్తలుంటే తప్ప ఆ పథకం విజయవంతం కాదనీ యీ కమిటీ ప్రతిపాదించింది. హరిజనులు, ముస్లిములు, తదితర మైనార్టీలు క్రమంగా కాంగ్రెసులో ప్రధాన స్థానాల్లో కనిపించడమే తగ్గిపోతున్నట్లు ఈ కమిటీ విమర్శించింది. స్వాతంత్ర్యాత్పూర్వం మైనార్టీలకు ప్రాధాన్యమిచ్చేందుకు ప్రముఖ కాంగ్రెసువాదులుసూడా కొంతవైపొలిగి అవకాశమిచ్చేవారని ప్రస్తావించబడింది.

కాంగ్రెసును పటిష్టం చేయడానికి యీ కమిటీలు తమ నివేదికల్ని ఉద్దేశించాయి.

స్వతంత్రుడుగా మాత్రమే శ్రీ యతిరాజారావు వ్యవహరణ

హైద్రాబాద్, నవంబరు 30

వరంగల్ జిల్లా కాంగ్రెసు మాజీ అధ్యక్షుడు శ్రీఎన్. యతిరాజారావును కాంగ్రెసు సంస్థనుండి మూడేళ్ళపాటు బహిష్కరిస్తూ నవంబరు 21న ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం నిర్ణయించిన వార్తను శ్రీ యతిరాజారావు నేడు ఖండిస్తూ తాను బహిష్కరింపబడలేదనీ అక్టోబరు 25నాడే తాను అన్ని పదవులకూ, ప్రాథమిక సభ్యత్వానికీ రాజీనామానిచ్చి ఉన్నాననీ ప్రకటన చేశారు. తాను కమ్యూనిస్టు పార్టీలో కాదుగదా మరేపార్టీలో కూడా చేరలేదనీకూడా ఆయన అన్నారు.

ఏపార్టీకి చెందకుండా తాను స్వతంత్రుడుగా వ్యవహరిస్తానని శ్రీ యతిరాజారావు చెప్పారు.

నేపాలీ విద్యార్థుల బృందం భారతదేశానికి రాక

న్యూఢిల్లీ, నవంబరు 30

నేపాలుకు చెందిన పదిహేనుమంది సభ్యులుగల ఒక విద్యార్థి బృందం నవంబరు 30వ తేదీన భారతదేశానికి వచ్చి డిసెంబరు 28వ తేదీవరకూ వుంటారు. మైసూరులో డిసెంబరు 7నుంచి జరిగే ఆరవ అంతర్విశ్వవిద్యాలయ యువజనోత్సవాలకు వారు హాజరవుతారు.

ఆ బృందం నవంబరు 30న పాట్నా వచ్చి చారిత్రిక, సాంస్కృతిక, ప్రాముఖ్యంగల స్థలాలనూ, విద్యాసంస్థలనూ, ప్రాజెక్టులనూ దర్శిస్తారు. కలకత్తా, భువనేశ్వర్, వాల్తేరు, మద్రాసు, మైసూరు, బెంగుళూరు, బొంబాయి, ఆగ్రా, మథుర, ఢిల్లీ, వారణాసి నగరాలను వారు సందర్శిస్తారు.

అల్ట్రావైలెట్ లైటర్ల సరఫరా

బొంబాయి సాంకేతిక విద్యాసంస్థకు

లెనిన్‌గ్రాడ్, నవంబరు 30

బొంబాయిలోని సాంకేతిక విద్యాసంస్థకూ, రంగూన్ విశ్వవిద్యాలయానికీ లెనిన్‌గ్రాడ్‌లోని ఒక సంస్థ కొత్త రకానికి చెందిన అల్ట్రావైలెటు లైటర్లను సరఫరా చేసింది. ఉష్ణప్రాంతాలకు అనుకూలముగా ఉండేట్లు యివి తయారు చేయబడ్డాయి.

ఈసంస్థ తయారుచేసిన వివిధ వైజ్ఞానిక యంత్ర పరికరాలు అనేక అంతర్జాతీయ ప్రదర్శనలలోనూ,సోవియటు దేశ ప్రదర్శనలలోను ప్రదర్శింపబడ్డాయి. ప్రవీణులు వీటిని గురించి సదభిప్రాయాలను వెల్లడించారు.

మూడో ప్రణాళికలో యువజన సంక్షేమం

25 కోట్ల పథకం తయారీ

అలహాబాద్, నవం 30

మూడో ప్రణాళికలో యువజనుల సంక్షేమాన్ని ఉద్దేశించి 25 కోట్లవిలువగల పథకాన్ని అఖిలభారత యువజన కాంగ్రెసు ఏర్పాటు చేసిన ఉపసంఘం తయారు చేసింది. ఈపథకం త్వరలోనే ప్లానింగ్ కమిషన్‌కు అందజేయబడగలదు.

ఈ పథకంలోని ముఖ్యాంశాలివి:

(1) రు. 900 లోపు ఆదాయంగల వారి పిల్లలందరకూ ఉచితవిద్య గరపే విధానాన్ని సాధ్యమయినంత త్వరలో అన్ని రాష్ట్రాలకూ విస్తరించాలి. (2) విద్య పూర్తి కాగానే ఏ విద్యాధికునికీ ఏ సాంకేతిక నిపుణునికీ నిరుద్యోగ పరిస్థితి ఎదురుకా నక్కరలేకుండా ప్రణాళికావసరాలను దృష్టిలో ఉంచుకొని వలసినంతమందికే ఉన్నత సాంకేతిక విద్యావకాశం కల్పించాలి. (3) సంతోషప్రదమయిన యువజనజీవితాన్ని దుఃఖమయంచేయగల లక్షణాల్నితొలగిస్తూ పరీక్షా విధానం సంస్కరించబడాలి. (4) విద్యార్థులకువిద్యాకాలంలోనే ఆర్జించుకొనే అవకాశాలు, చూపాలి. (5) పాఠశాలలు కాలేజీలలో నిర్బంధ సాంఘిక సేవా ప్రణాళికను అమలు జరపాలి.

పట్టణాలలోని విద్యార్థితరయువకులకు కనీసం పార్టుటైం ఉద్యోగాలైనా చూపాలనీ ఎక్కువ సాయం పాఠశాలలు ప్రారంభించ బడాలనీ కూడా అభ్యర్థించబడింది.

ఆయుర్వే

టెండరు ప్రకటన

ఈక్రింద పేర్కొనబడిన పనికిగాను సమోచైనట్టి పబ్లిక్ వర్క్సుశాఖ యొక్క కంట్రాక్టర్లనుంచి, ప్రసిద్ధసంస్థలనుంచి సీలువేసిన టెండర్లు కావలెను.

క్రమ సంఖ్య.	పనిపేరు	చలాను రూపంలో మాత్రమే ఇవ్వవలసిన బయానా ధనం,	పనిపూర్తి కావలసిన గడువు.	టెండరు పత్రాల ఖరీదు.
1.	హైద్రాబాదు, సైఫాబాదులో బాండ్ లైన్స్ వద్ద 5 సర్కిల్ ఇనస్పెక్టర్ల ఇండ్లను (ఒక అంతస్తువి), 3 సబ్ ఇనస్పెక్టర్ల (జంటఇండ్లు)ఇండ్లను 2 అంతస్తులవి- నిర్మించుట కంట్రాక్టుమొత్తం సుమారుగా రూ. 1,64,820.00	రూ. 4,140	7 నెలలు	రూ.నపై. 13—2[illegible]

టెండర్లు 9-12-1959 తేదీ సాయంత్రం 3-30 గంటలవరకు స్వీకరించబడి అదేరోజు సా. 4 గంటలకు తెరువబడతాయి. రేట్లు పట్టికలు, స్పెసిఫికేషన్లు మొదలైన వాటితోసహా టెండరుఫారములు 2-12-1959 తేదీ నుండి 7-12-59 తేదీ వరకు పనిరోజులలో ఆఫీసువేళలలో పైనపేర్కొన్న ఖరీదుకు విక్రయించబడతాయి. తమ ఆదాయంపన్ను, అమ్మకంపన్ను క్లియరెన్సు సర్టిఫికెట్లుపొందినట్టి కంట్రాక్టర్లు మాత్రమే యీ పనికి టెండర్లు పంపుటకు అర్హులు. పని ఎం.డి.ఎస్.ఎస్. ననుసరించి జరుగవలెను. బాండుపై సంతకంచేసిన తేదీలగాయతు ఏడు నెలలలోపుగా పనిపూర్తి చేయబడవలెను. (మాక్కౌటు తేదీనే ఒప్పందం బాండు తేదీగా గుర్తించవలెను.)

(సం.) టి. వీర్నాథ్‌రాయ్
సూపరింటెండింగు ఇంజనీరు, ప.వ.శాఖ
హెడ్‌క్వార్టర్స్ సర్కిల్.

హైద్రాబాద్ అగ్రికల్చరల్ కో-ఆపరేటివ్ అసోసియేషన్ లిమిటెడ్
పాలపొడి అమ్మకము

ప్రకటన

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమునకు కేటాయించబడిన అమెరికన్ స్కిమ్‌డ్ పాలపొడి రాష్ట్రములోని తెలంగాణ ప్రాంతములో యీ కార్యాలయములోని నోటీసుబోర్డులో ప్రకటింపబడిన జాబితాలోని డీలర్లద్వారా అమ్మకమునకు గలదని ఇందుమూలమున ప్రజలకు తెలియజేయ బడుచున్నది. ఈ పాలపొడి బోనఫయిడ్ కొనుగోలు దారులకు పౌను రు. 0-64 న. పైసల చొప్పున అమ్మబడును. ఆక్ట్రాయ్‌డ్యూటీ, సేల్స్‌టాక్స్ మినహాయించి విడిగా వ్యక్తికి 2 పౌనులకు మించి యివ్వబడదు.

పాలపొడి అమ్మకములో ఏ విధమైన ఫిర్యాదులున్న మొదల కోపరేటివ్ డిపార్టుమెంట్ స్థానిక ఆఫీసర్లకు లేక యీ కార్యాలయమునకు అందజేయవలెను.

(ఖాజా గౌసుద్దీన్)
స్పెషల్ ఆఫీసర్.

మంచి ఔషధములు మరియు సరసమైన ధరలకు

మదన్ మెడికల్ హాల్

గౌలిగూడ (ఫైర్ స్టేషన్‌వద్ద) హైద్రాబాదు.

నమ్మకమైన సేవచేయుటకు తగిన నూతన షాపు.

(A A)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

టెండరు ప్రకటన

ఈ క్రింద పేర్కొనబడిన పనులకుగాను సమోచైన కంట్రాక్టర్లనుంచి, ప్రసిద్ధ సంస్థలనుంచి టెండర్లు కావలెను. టెండర్లను హైద్రాబాదులోని హెడ్ క్వార్టర్స్ సర్కిల్ ప.వ. శాఖ సూపరింటెండింగ్ ఇంజనీరు 21-12-1959 తేదీ సాయంత్రం 3-30 గం. (ఐ. ఎస్. టి)ల వరకు స్వీకరిస్తారు.

టెండర్లను అదే రోజు సా. 4 గం (ఐ. ఎస్. టి.) లకు తెరుస్తారు. ఆ సమయంలో టెండరర్ల అధికారిక ప్రతినిధులు హాజరు కావచ్చును.

క్రమ సంఖ్య	పనిపేరు	కంట్రాక్టు స్వభావం	కంట్రాక్టు మొత్తం	బయానా ధనం	అమ్మకంపన్నుతో సహా టెండరు పత్రాల ఖరీదు	పనిపూర్తి చేయవలసిన గడువు
			రూ.	రూ.	రూ.	
1.	హైద్రాబాదు, వికారాబాదు రోడ్డును మైలు 13/5 330 అడుగులవద్ద నుంచి మైలు 25/0 వరకు డస్టుప్రూఫ్ చేయుట (మొదటి సెక్షన్)	కె. 2 పిన్‌వర్క్	1,67,000/-	4175/-	13-26	పది నెలలు
2.	హైద్రాబాద్, వికారాబాద్ రోడ్డును మైలు 25/0 వద్ద నుంచి మైలు 34/0 వరకు డస్టుప్రూఫ్ చేయుట (రెండవ సెక్షన్)	,,	1,62,000/-	4050/-	12-24	పది నెలలు
3.	హైద్రాబాద్, వికారాబాద్ రోడ్డును మైలు 34/0 వద్ద నుంచి మైలు 37/8-330 అడుగుల వరకు డస్టుప్రూఫ్ చేయుట మరియు మున్నిగూడా, వికారాబాదు-సదాశివపేట రోడ్డును మైలు 0/0 వద్దనుంచి మైలు 5/5 వరకు డస్టుప్రూఫ్ చేయుట (మూడవ సెక్షను)	,,	1,68,000/-	4200/-	13-26	పది నెలలు

పై పనులయొక్క టెండరుపత్రములను ఈక్రింద సంతకం చేసినవారి కార్యాలయంనుంచి 9-12-1959 తేదీ నుంచి 16-12-1959 తేదీ వరకు ఏదైనా పనిరోజున పైనఒక్కొక్కపనికి తెలుపబడిన ఖరీదునుచెల్లించి పొందవచ్చును.

బయానా ధనం ప్రామిసరీలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, ప. వ. శాఖ, రోడ్స్ డివిజను, హైద్రాబాదు పేర యీ క్రింది పద్ధతుల చెల్లించవలెను.

మేజర్ హెడ్. పి. డిపాజిటు, అడ్వాన్సులు పి. II వడ్డీలేని డిపాజిటు.

మేజర్ హెడ్:- డిపార్టుమెంటల్, జుడిషియల్ డిపాజిట్ సివిల్ డిపాజిట్లు, రెవెన్యూ డిపాజిట్ల పద్ధతుల ఇతర డిపాజిట్లు- ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, ప. వ. శాఖ. రోడ్స్ డివిజను హైద్రాబాదు తరఫున బయానా ధనం డిపాజిట్లు. చలాను డూప్లికేటు టెండరుకు అనుబంధ పరచబడింది.

(సం.) టి. వీర్నాథ్‌రాయ్,
సూపరింటెండింగ్ ఇంజనీరు ప. వ. శాఖ, హెడ్ క్వార్టర్స్ సర్కిల్,
రెడ్ హిల్స్, హైద్రాబాదు- దక్కన్.

చైనావివాదంవల్లనైనా భారతవిధానాలు మారాలి

రాజాజీ అభిప్రాయం

కోయంబత్తూరు, నవంబరు 30

ఇండియా ఏ అగ్రరాజ్య కూటమితోనూ చేరకుండా తటస్థంగా ఉండడమే చైనాతో ఇప్పుడేర్పడిన తగాదాకు హేతువు అనీ చైనా స్నేహరాజ్యంగానే ఇన్నాళ్ళూ వ్యవహరించి ఇప్పుడు భారత దేశాన్ని మోసగించి తీవ్ర పరిస్థితి తెచ్చిపెట్టిందనీ జిల్లా స్వతంత్ర పార్టీ సమావేశంలో మాట్లాడుతూ నిన్న రాజాజీ అన్నారు.

హంగెరీ వ్యవహారంపై ఐక్యరాజ్య సమితి చర్చలలో ఇండియా అమెరికా వ్యతిరేక విధానాన్ని అనుసరించి ఉండక పోయినట్లయితే చైనా-ఇండియా సరిహద్దు వివాదం సందర్భంగా అమెరికా తప్పక ఇండియాకు సాయంవచ్చేదేనని కూడా రాజాజీ అభిప్రాయపడ్డారు. భారతప్రధాని నెహ్రూ చాల సదుద్దేశంతోనే గతఐదేళ్ళనుండీ చైనా దురాక్రమణల్ని గురించి ఎవ్వరికీ చెప్పకుండా రహస్యంగా ఉంచారు. అప్పటి నుండి కూడా చైనావాళ్ళు భారత భూభాగంలోరోడ్లునిర్మిస్తూ నేఉన్నారు ఇప్పుడు పరిస్థితి తీవ్రంగా ఉంది. ఏమి చేయాలన్న విషయాన్ని పార్టీవ్యత్యాసాలకు అతీతంగా ఉండి అందరూ ఆలోచించాలి అని రాజాజీ పేర్కొన్నారు.

చైనాతో వివాదం యుద్ధానికిదారి తీసినాతీయకపోయినాఖారీ మొత్తాల్ని రక్షణకోసం ప్రభుత్వంవినియోగించక తప్పదు. అంటేప్రణాళికలఅవసరాల్ని స్వరూపాల్ని కొంత మార్చాలన్న మాట. చైనా దెదురు పేరుతో చైనా భారత ప్రభుత్వం తన విధానాల్ని మార్చుకొంటే తాను అట్టి అవకాశం తెచ్చిపెట్టినందుకు చైనాసుఅభినందిస్తానని కూడా రాజాజీ అన్నారు.

ఇక్కడ రాజాజీకి 20 వేల రూపాయల చెక్ పార్టీ నిధికై బహూకరించబడింది.

ఒకసారి కోయంబత్తూరువచ్చి పైవేటు రంగంలో వ్యవసాయమూ పరిశ్రమాకూడా ఎలా అభివృద్ధి చెందగలవో పరిశీలించాల్సిందిగా రాజాజీ మంత్రులకు సూచనచేశారు.

నిరాహారదీక్షావిరమణ

కొవ్వూరు, నవంబరు 30

కొవ్వూరు స్టేషన్‌లో మెయిల్ బండ్లు, జనతా ఎక్స్‌ప్రెస్‌లు ఆగాలనీ రాజమండ్రినుండినర్సాపూర్‌కు నేరుగా రైలు వేయాలనీ, నం12 రైల్ కారును తాడేపల్లిగూడెంవరకూ పొడిగించాలనీ కోరుతూ నిరాహారదీక్షను ప్రారంభించిన శ్రీ ఆలపాటి చెంచయ్య 27 వ తేదీన తన దీక్షను విరమించారు.

ఆయన సూచనలు పైంటేబుల్ కమిటీ ముందుంచ బడగలవని విజయవాడ డివిజనల్ సూపరింటెండెంటు తెలియబరిచినమీదట యీదీక్షావిరమణ జరిగింది.

రోదసీ యాత్రికులకు శాకాహారం

లెనిన్‌గ్రాడ్, నవం 30

లెనిన్‌గ్రాడ్ విశ్వవిద్యాలయం జీవశాస్త్ర విభాగానికి చెందిన ప్రొఫెసర్ వ్లాడిమీర్ చెర్నొకోవ్ టాస్ విలేఖరికి యిచ్చిన ఒక ఇంటర్‌వ్యూలో రోదసీ యాత్రికులకోసం పోషక పదార్థాలు సమృద్ధికరంగా ఉన్న ఆకుపచ్చని ఆహారం తయారు చేయబడిందని తెలియజేశారు. ఈ ఆహారం ఒకరకపు నీటి మొక్కలనుండి తయారు చేయబడింది. ఇది పొడి రూపంలో ఉన్నది. ఈ పొడిలో చిక్కుళ్ళలో ఉండే దానికంటే యెక్కువగా మాంసకృత్తులు, నిమ్మకాయలో ఉన్నదానికంటే యెక్కువగా విటమిన్లూ ఉన్నాయి.

నీటి మొక్కలపైన పరిశోధనలను జరుపగా, భూమిమీద పెరిగే మొక్కలలో కంటే వాటిలో యెక్కువ పోషక పదార్థాలున్నట్టు వెల్లడయింది. ఈ మొక్కలలో పోషక పదార్థాలు వాటంతటవే తయారవుతాయి. ఇందుకోసం ఆమొక్కలకు కొద్దిగా ఉప్పు కలిపిన నీరు చాలు.

నూనె పదార్థం యెక్కువ ఉండేట్టు యీ మొక్కలను రూపొందించడానికి వీలుగా ఉంటుంది. అందువల్లనే యీ నీటి మొక్కలకు "మాంసపు మొక్కలు" అన్న పేరు గూడా వచ్చింది.

ఈ మొక్కలు రోదసీ యాత్రికులకు సమృద్ధి కరమైన పోషక పదార్థాలుగల ఆహారంగా ఉపయోగ పడుతాయి.

కొత్తగా 25 నయా పైసల నాణాల విడుదల

డిసెంబరు 1నుండి

న్యూఢిల్లీ, నవం 30

డిసెంబరు 1నుండి 25 నయాపైసల నాణాలువిడుదలచేయబడుతున్నాయి.

రిజర్వుబ్యాంకాఫ్ ఇండియా అన్ని ఏజన్సీలు, బ్రెంచీలు, సబ్ బ్రెంచీలలో యీ నాణాలు లభిస్తాయి. ఈ కొత్త నాణెం పూర్తి నికెలుతో గుండ్రంగా తయారు చేయబడింది. దీని బరువు 2 న్నర గ్రాములు. అంటేఇప్పటిపావలా నాణెంకన్న కొద్దిగా తక్కువ.

ప్రస్తుత పావలా నాణాలు కూడా చలామణీలో ఉంటాయి.

వాషింగ్టన్‌కు శ్రీ ఎం.సి. ఛాగ్లా పయనం

న్యూఢిల్లీ, నవంబరు 20

అమెరికాలోని భారతీయ రాయబారి శ్రీ ఎమ్. సి. చాగ్లా. ఆయన సతీమణి హేగ్‌నుంచి వాషింగ్‌టన్‌కు బయలుదేరేముందు, వారికి హేగ్‌లోని భారత దూత్యప్రతినిధి విందుచేశారు. శ్రీ చాగ్లా హేగ్ లో అంతర్జాతీయ న్యాయస్థానంలో భారతదేశపుప్రత్యేక న్యాయమూర్తిగా పనిచేస్తున్నారు. చాగ్లా దంపతుల గౌరవార్థం చేసిన విందుకు నెదర్లాండ్సు విదేశ వ్యవహారాల కార్యదర్శి, వివిధరాయబారులు హాజరైనారు.

రాష్ట్రంలో బాల నేరస్తులు

గతమూడేళ్ళ పరిస్థితి సమీక్ష

హైద్రాబాద్, నవం 30

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత మూడు సంవత్సరాల వివరాలను పరిశీలిస్తే బాలనేరాలు తగ్గుముఖం పట్టినట్లు తెలుస్తుంది.

1956 లో నమోదైన బాల నేరాలు 880,1957 లో యీ సంఖ్య 703 కు తగ్గింది. 1958 లో 714 నేరాలు సంభవించాయి. 1959 మొదటి మూడు నెలల్లో నమోదైన బాలనేరాలు 461. ప్రభుత్వ దృష్టికి వచ్చిన బాలనేరస్తులు 1956 లో 829 మంది, 1957 లో 774 మంది, 1958 లో 660 మంది 1959 మొదటి మూడునెలల్లో 455 మంది ఉన్నారు. వీరంతా బాలురు. ఇక బాలికలసంఖ్య వరుసగా 1956లో 17, మరు సంవత్సరం 26, ఆ పిమ్మటి యేడాది 36, 1959 మొదటి మూడునెలల్లో 36 ఉంది. వీరిలో చదువు వచ్చిన బాలనేరస్తుల సంఖ్య వరుసగా 79, 166, 86, 77 ఉంది.

యుగోస్లావియాతో చైనా వైరుధ్యం?

అల్బేనియాతో ఆంతర్యంకూడా

పెకింగ్, నవంబరు 30

యుగోస్లావియా 15వ విమోచన దినోత్సవ సందర్భంగా గత రాత్రి ఇక్కడ జరిగిన విందుకు చైనాప్రముఖ నాయకులెవ్వరూ రాలేదు. ఫోటా అధికారులు 80 మందిలోపు హాజరయ్యారు.

చైనా పాలిట్ బ్యూరోసభ్యుడు, కమ్యూనిస్టుపార్టీ ఉపాధ్యక్షుడు అగు మార్షల్ ఛూటే యీవిందుకు హాజరు కాకుండా పలువురు ఇతర ప్రముఖులలో కలిసి అల్బేనియా రాయబార కార్యాలయంలో జరిగిన విందుకు హాజరయ్యాడు.

మూడోప్రణాళికలో సోమేశ్వరం ప్రాజెక్టు

కడెంనది, గుండు వాగులమీద 180 లక్షలతో జలవిద్యుత్ప్రణాళికకు ఆలోచన

ఆదిలాబాద్, నవంబరు 30

ఆదిలాబాద్ సమీపంలోని సోమగుండం జలపాతాన్ని రాష్ట్రపి.డబ్ల్యు.డి. మంత్రి శ్రీ కె. వి. నరసింగరావు గత గురువారంనాడు సందర్శించారు. ఆయనవెంట స్పెషల్ చీఫ్ ఇంజనీరు శ్రీ ఎల్. వెంకటకృష్ణ అయ్యర్ ఇతర అధికారులుకూడా ఉన్నారు.

ఈ సోమగుండం జలపాతంనుండి విద్యుచ్ఛక్తి ఉత్పత్తి చేయడానికై ఇక్కడ రెండు డాంలు నిర్మించాలన్న తలంపు ఉంది. ఈ డాముల్లో ఒకటి జలపాతానికి ఎగువన కడెం నదిమీద, రెండోది కడెంనది ఉపనది అయిన గుండువాగుమీద నిర్మిస్తారు. ఈరెండో డాము గుండువాగు కడెం నది లో కలిసేచోటుకు నాలుగుమైళ్ళు ఎగువన అనగా హైద్రాబాదు - నాగపూరు రోడ్ పైగల నేరేడుగొండ గ్రామానికి నాలుగుమైళ్ళు దూరంలో ఉంటుంది.

ఈ డాముల నిర్మాణ కార్యక్రమానికి పూనుకొన్న తర్వాత దీన్ని సోమేశ్వరం ప్రాజెక్టు అని పిలుస్తారని మంత్రి చెప్పారు. దీనికై 180 లక్షలు ఖర్చవుతుంది.

ఈసోమేశ్వరం ప్రాజెక్టువల్ల 3380 కిలోవాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి కావడమేకాక 6500 ఎకరాలకు సేద్యపునీటి సౌకర్యం ఏర్పడుతుంది. ఇక్కడి విద్యుచ్ఛక్తి నిర్మల్, బోథ్, ఉట్నూరు, ఆదిలాబాదు, కాగజ్ నగర్‌లకు లభించగలదు.

కడెంనది వరదలకుకూడా ఆనకట్టగా ఉపయోగపడగల యీప్రాజెక్టు మూడో ప్రణాళికలో చేపట్టబడుతుందని తెలుస్తున్నది.

పోచేరాజలపాతాన్నికూడా మంత్రి సందర్శించారు.

గానుగనూనె పరిశ్రమ

విద్యుత్ గానుగల్ని ప్రవేశపెట్టాలని శ్రీ భగవంతరావు

వరంగల్, నవంబర్ 28

గ్రామాలలో మామూలుగా నూనె పరిశ్రమలోపశువులతో లాగబడేగానుగలకు బదులుగా విద్యుచ్ఛక్తితో నడిచే గానుగల్ని వాడితే సామర్థ్యం పెంపుదలయే కాక నూనెఅధికంగా ఉత్పత్తి చేసే అవకాశం కూడా ఉండగలదని దక్షిణ ప్రాంత నూనె పరిశ్రమ ప్రతినిధులమహాసభకు అధ్యక్షోపన్యాసంలో రాష్ట్ర స్వల్ప పరిశ్రమల మంత్రి శ్రీ అనగాని భగవంతరావు అన్నారు.

దక్షిణాది రాష్ట్రాలన్నింటినుండి ప్రతినిధులు హాజరైన యీసమావేశం స్తంభంపల్లి గ్రామంలో ఏర్పాటైంది. దీనికి అఖిలభారత ఖాదీ గ్రామ పరిశ్రమల బోర్డు సభ్యుడు శ్రీ జవేరిభాయ్ పటేల్ ప్రారంభోత్సవం చేశారు. రాష్ట్ర ఖాదీ గ్రామ పరిశ్రమల బోర్డు అధ్యక్షుడుగా శ్రీ భగవంతరావు అధ్యక్షతకు ఆహ్వానింపబడ్డారు. కానిఆయన రాజాలకపోయినందున ఆయన ఉపన్యాసాన్ని రాష్ట్ర బోర్డు కార్యదర్శి శ్రీ సాంబయ్య చదివారు.

విద్యుచ్ఛక్తి గానుగల్ని వాడడమంటే కార్మికులను నిరుద్యోగుల్ని చేయడంకాదనీ నూనెవిత్తులలో కొంత నూనె వృథాగామిగిలిపోకుండానూనె అధికోత్పత్తికి తోడ్పడడంగానే ఉండాలనీ శ్రీ భగవంతరావు చెప్పారు. భారత దేశంలో 4 లక్షల గానుగలూ ఉన్నాయి. ఇంతేకాక దేశములో వెయ్యికిపైగా నూనెమిల్లులున్నాయి. అయినప్పటికీ నూనె ఉత్పత్తిలో గానుగలే ఇంకా ప్రధాన పాత్ర వహిస్తూ గ్రామాల్లో కొంత నిరుద్యోగ నిర్మూలనానికి తోడ్పడుతున్నాయి.

ప్రస్తుతం మిల్లు నూనెకన్న గానుగ నూనె కొనుగోలుదార్లు ప్రోత్సహించే నిమిత్తం ఇవ్వబడుతున్న రిబేటు పద్ధతిని ప్రస్తావించి శ్రీభగవంతరావు యీ పద్ధతి గానుగ నూనె పరిశ్రమ అభివృద్ధికి ఆరోగ్యకర విధానం కాదన్నారు. రిబేటు పద్ధతికన్న గానుగ నూనె పరిశ్రమను వడ్డీలేకుండా ఋణాలు ఇవ్వడం, అభివృద్ధికర పరికరాల కొనబడికి సబ్సిడీ, మార్కెటింగ్ సౌకర్యాలు మున్నగునవి కల్పిస్తే మంచిదని ఆయన సూచించారు.

శ్రీ జవేరిభాయ్ పటేల్ తన ప్రారంభోపన్యాసంలో ఇతర గ్రామీణ పరిశ్రమలవలెనే నూనె గానుగ పరిశ్రమ వల్లకూడా లక్షలాది కుటుంబాలు బ్రతుకుతున్నాయన్నారు. ఈ పరిశ్రమలో విద్యుచ్ఛక్తి గానుగల్ని ప్రవేశపెడితే కొందరికి నిరుద్యోగం సంభవిస్తుందనీ విద్యుచ్ఛక్తి ప్రవేశంతో పేదవారికి పరిశ్రమలో స్థానం నశించి దాన్ని ధనికులు ఆక్రమించే ప్రమాదం ఉందనీ ఆయన అన్నారు.

రాజ్యసభ సభ్యుడు హెచ్. డి. రాజామృతి

మద్రాస్, నవంబరు 30

రాజ్యసభ సభ్యుడు శ్రీహెచ్. డి. రాజా (స్వ) నేటి ఉదయం తన 54వ ఏట యిక్కడ మరణించారు.

ఆయన గత ఎన్నికలలో లోకసభకు అప్పటి కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారితో పోటీచేసి ఓడిపోయారు.

రైలుదారిమీద ప్రేలుడు ప్రమాదం

అంబాలా, నవంబరు 30

గతరాత్రి 9-35ప్రాంతాల సాన్నా, చకోలరీ స్టేషన్ల మధ్య అమృత్‌సర్ - బటాలా - పఠాన్‌కోట ప్యాసింజెరు రైలు నడుస్తుండగా రైలుపట్టాలమీద ఒక ప్రేలుడు పదార్థం ప్రేలిన సందర్భంగా రైలు దారి చెడిపోయింది, ఇంజను దెబ్బతిన్నది. ఎవరికీ గాయాలు తగులలేదు.

ఆఫ్రికన్ లారీ డ్రైవర్ ఆత్మహత్య

కేప్‌టౌన్, నవంబరు 30

కేప్‌టౌన్ తెల్లవారి నివాసానికై ప్రత్యేకింపబడినందున 58 సంవత్సరాల ఆఫ్రికన్ లారీ డ్రైవర్ ఫ్రెడ్రిక్ మిచెల్ ఆత్మహత్యచేసుకొన్నాడు. ఈతను తన కుటుంబంతో కేప్‌టౌన్‌లో గత 30 ఏండ్లుగా ఉంటున్నాడు.

బ్రిటన్‌తో కైరో దౌత్య సంబంధాలు

కైరో, నవంబరు 30

బ్రిటన్‌తో దౌత్యసంబంధాల నెలకొల్పుకొనడానికి ఐక్యఅరబ్ రిపబ్లిక్ నిర్ణయించుకొన్నదని ప్రభుత్వఅధికార వార్తాపత్రిక అల్ గొమ్హూరా ప్రకటించినది.

నల్లమందు ఉత్పత్తి పెంపుదలకు యోచన

న్యూఢిల్లీ, నవంబరు 30

దేశంలో నల్లమందు ఉత్పత్తిని పెంపొందించేందుగాను దాని తాలూకు సేద్యపు భూవిస్తీర్ణాన్ని పెంపొందించేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని కేంద్ర ఆదాయ, పౌర వ్యయశాఖామంత్రి డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి ఇటీవల లోకసభలో శ్రీ కామత్ అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పారు.

కేరళ కమ్యూనిస్టుపార్టీ

త్రిచూర్, నవంబర్ 30

ఎమ్. ఎన్. గోవిందనాయర్‌ను ప్రధాన కార్యదర్శిగా కేరళ కమ్యూనిస్టుపార్టీ తిరిగి ఎన్నుకొన్నది.

వెండి,బంగారు ధరలు

సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య దుకాణం

సిద్దంబర్ బజార్, ఫోన్ నెం. 4890

హైద్రాబాద్, నవం 30

బంగారం	124-0-0
అశోక్ చిపు	124-4-0
సవరను	80-8-0
వెండి (తు॥ 100 కి)	206-8-0
తు 1 కి రు.	2-1-6

సెంట్రల్ కో ఆపరేటివ్ శిక్షణ సంస్థ

హైద్రాబాద్, నవంబరు 30

1954 అక్టోబరు 4వ తేదీన ప్రారంభించబడిన సెంట్రల్ కో ఆపరేటివ్ ఇన్‌స్టిట్యూట్ 1958లో హైద్రాబాదుకు తరలించబడి పురోగమిస్తున్నది. సహకారం. సహకార శాసనాలు, గ్రామీణ ఆర్థికశాస్త్రం, సహకార ఆడిటింగ్ మున్నగు అంశాలపై శిక్షణ యివ్వబడుతున్నది. 1956-57లో 22 గురు సీనియరు ఇన్‌స్పెక్టర్లు, 144గురు జూనియరు ఇన్‌స్పెక్టర్లు కోర్సులో చేరారు. త్వరలో 240మంది సీనియరు ఇన్‌స్పెక్టర్లు చేరగలరు. శిక్షణకువచ్చేవారిని పబ్లిక్ సర్వీసు కమీషన్ ఎన్నిక చేస్తుంది.

123 గురు సీనియరు ఇన్‌స్పెక్టర్ల సంవత్సర శిక్షణకాలం 1959 అక్టోబరు 7న ముగిసింది.

ఈ సంస్థలో ఒక ప్రిన్స్‌పాల్, ముగ్గురు సీనియరు, 10 మంది జూనియరు లెక్చరర్లు ఉంటారు. 60 మందికి హాస్టలు సౌకర్యం ఉంది.

మీ పొదుపు ధనం ఇంతై, ఇంతింత అవుతుంది

గడువు డిపాజిటు పొదుపు పథకం

వివరాలు ఏ పోస్టాఫీసులోనైనా లభిస్తాయి

7 వ మహత్తర వారం
సాహితి ఆర్టు ప్రొడక్షన్స్
బండరాముడు
(తెలుగు)
చిత్రి - సికింద్రాబాదు.
4-12-59 నుండి: భారత్ టాకీస్- మహబూబునగర్.
3-12-59 నుండి: ప్రభాత్- నిజామాబాదు.
తదుపరిమార్పు: సెలక్టు- బోల్లారం. రీగల్- హైద్రాబాద్.
(Nima) పూర్ణ విడుదల

10 వ సంయుక్త వారము
ఈగల్ ఫిలిమ్స్
* ఉజాల *
తా॥ మాలాసిన్‌హా, షమ్మీకపూర్.
రాయల్ అలంకార్
హైద్రాబాదు. సికింద్రాబాదు.
ఆటలు: 6-30, 9-30 గం॥
మరియు లక్ష్మి - వరంగల్.
(Trupix) మహేశ్వరి పిక్చర్స్ విడుదల.

16 వ సంయుక్త వారము
శ్రీ వేంకటరమణా ఫిలిమ్స్ వారి
బాలనాగమ్మ
తా॥ అంజలి, రాజసులోచన, ఎన్. టి. రామారావు, సూర్యకళ, రేలంగి, ఎస్. వి. రంగారావు.
రీగల్ - హైద్రాబాదు.
ఆటల సమయములు: 6-00; 9-30 గం॥
శ్రీ కృష్ణాటాకీస్ & రమేష్
సూర్యాపేట్ నిజామాబాదు.

మహత్తరమయిన 3 వ వారము
పద్మినీ పిక్చర్స్ వారి
* సెభాష్ పిల్లా! *
సాగర్ మనోహర్
హైద్రాబాద్. సికింద్రాబాద్.
మరియు మోహన్ రామా
నిజామాబాద్. వరంగల్.
Trupix) విజయ డిస్ట్రిబ్యూటర్స్ విడుదల.

5 వ వారము
నగీనా ఫిలిమ్సువారి సట్టా బజార్
తా॥ మీనాకుమారి, బాల్ రాజ్ సహాని, జానీవాకర్,
లిబర్టీ- హైద్రాబాద్.
ఆటలు: 6-30 మరియు 9-30,
ఎస్. బి. పిక్చర్స్ విడుదల.

తదుపరి మార్పు:
చిత్రా టాకీస్- సికింద్రాబాద్.

భాస్కర్ ప్రొడక్షన్స్
* మనోరమ *
(తెలుగు)
తా॥ కృష్ణకుమారి, బాలయ్య, రమణారెడ్డి, సూర్యకాంతం, ఆదోనిలక్ష్మి.
తేదీకై నిరీక్షించండి:
10 వ సంయుక్త వారము
నోబుల్ టాకీస్ - మల్లేపల్లి, (హైద్రాబాద్.)
మరియు
భారత్ టాకీస్- మహబూబ్‌నగర్.
(Nima) ఉదయశ్రీ విడుదల.

రేడియో కార్యక్రమాలు

హైద్రాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

2 డిసెంబరు సోమవారం

ఉ॥ 6-30 సుప్రభాత్ (ఎ.ఠి), 6-35 కార్యక్రమ వివరణ 6-40 భక్తిరంజని 7-00 తె.వా. 7-15 ఎస్.ఎస్. శ్రీనివాసన్: వేణువు 7-45 సంగీత శిక్షణ 8-00 ఆం. వా, 8-15 హిం. వా 8-30 హిం దూ స్థానీ సంగీత పాఠం 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం (విజయవాడనుండి రిలే) 1-00 "మహిళా సమాజం" స్త్రీలకు, అవసరమైన విషయాలు: ప్రణాళికలకు తోడ్పడుట ప్రసంగము. ఈ పాట వినండి, నా టా మ్ టీ, అమ్మ పిలుస్తోంది, గ్రామం. 1-30 లయ విన్యాసం: లయ విద్వాంసులు 1-50 తె.వా, 2-00 శాస్త్రీయ సంగీత (ఠి), 2 10 ఉ.వా. 2-20 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ) 2-50 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

(ప్రసారము 2 తరువాయి)

3-45 ఉన్నత పాఠశాల విద్యార్థులకు. ఆర్థిక శాస్త్రము: పెట్టుబడిదారులు, కార్మికుల మధ్య సంఘర్షణ ప్రసంగము, హిందీ పాఠము, సంగీత పాఠం 4-15 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 నాటిక (ఉర్దూ), ఘజల్ (ఎ.ఠి), 7-00 తె.వా, 7-15 ఆదాన్ ప్రదాన్, హిందీ మహాకవులు: దేవకవి ప్రసంగము రామమూర్తి "రేణు" 7-30 వార్తావాహిని 7-40 విరామసంగీతము (ఠి), 7-45 సుగమ్‌సంగీత్ (ఠి), 8-00 "యుద్ధం మాకొద్దు" నాటిక (మద్రాస్ నుండి రిలే) 8-30 (ఢిల్లీ నుండి రిలే) 8-50 వసంత్ పి. గోడ్సే: సుగమ్‌సంగీత్ (ఠి), 9-00 ఆం.వా, 9-15 ఉ. వా, 9-30 సి.హెచ్, భీమశంకరరావు 10-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

హైద్రాబాదు- బి

42.02మీ (7140 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె 8-45 ప్రసార సమాప్తి.

30.96 మీ (9720 కిలోసై)

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె 2-10 ఎస్.ఎస్. రాజు, 2-20 ఎస్. ఎస్. శ్రీనివాసన్: వేణువు 2-50 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

ప్రసారము 2 (తరువాయి)

3-445 హైదరాబాద్ ఎ వలె 4-15 ప్రసార సమాప్తి.

60.14 మి (4988 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె 6-15 గ్రామస్థుల కార్యక్రమము, వదుగురు చదువు పాట, ఎర్రపత్తి సాగు, పురాణ కాలక్షేపం, ప్రధాన పురుషులు: వడ్డాది సుబ్బారాయుడు, ధాలకు సంబంధించినది. దర్యాప్తుకై ఏవర్గమైనా ఫిర్యాదుచేస్తేనే పోలీసు అంశం తలెత్తుతుంది. ఆపని యింత వరకూ ఏపక్షమూ చేయలేదు. విదేశాంగశాఖకు ఫిర్యాదుచేయడమే జరిగింది.

నవంబర్ 27 మధ్యాహ్నం ఢిల్లీలోని అమెరికా రాయబారి విదేశాంగశాఖ కార్యదర్శిని కలసి బొంబాయిలోని చైనీస్ కాన్సులేట్‌కు చెందిన ఒక చైనా జాతేయుడు అమెరికాలో రాజకీయ ఆశ్రయంకొరకు విజ్ఞప్తి చేసుకొన్నాడనీ, యిందుపై ఏ మి చేయాలో తెలియజేయుమనిఅమెరికా విదేశాంగ వ్యవహారాలశాఖ కోరబడిందనీఅన్నారు.

నవంబర్ 28వ తేదీన అమెరికా రాయబారి కార్యాలయం ఒక అమెరికన్ జాతీయుని అపహరించి చైనా కాన్సులేట్ జనరల్ కార్యాలయంలో నిర్బంధించినట్లు ప్రభుత్వానికి ఫిర్యాదు చేసింది. అంతకుముందు రోజున ఢిల్లీలోని చైనా ప్రతినిధి విదేశాంగశాఖ ప్రతినిధినికలసి బొంబాయిలోని చైనా రాయబారి కార్యాలయముందు ఒక ప్రదర్శనం జరిగిందనీ, తమ కాన్సులేట్ సభ్యుడొకరిని ముందు రోజున అమెరికావారు అపహరించారనీ పేర్కొన్నది.

అమెరికావారి కథనం ప్రకారం అమెరికాలో రాజకీయ ఆశ్రయం కోరిన చైనీయునితో టాక్సీలో కూర్చుని వెడుతున్న అమెరికా జాతీయుని చైనాకాన్సులేటు కార్యాలయంవద్ద టాక్సీ ఆపిన సందర్భంగా చైనావారు నిర్బంధించారు.

ఈ ఉదయం చైనా రాయబారి విదేశాంగ వ్యవహారాల శాఖ కార్యదర్శిని కలుసుకొని తమ జాతీయుని నవంబర్ 26 న అమెరికా కాన్సులేట్ వారు అపహరించారనీ, నవంబర్ 27 వరకూ నిర్బంధంలో ఉంచారనీ పేర్కొన్నారు. చాంగ్ చైనా కాన్సులేట్‌లోనికి పారిపోబోతుండగా అమెరికావారు కత్తిపట్టుకొని అతనిని తరిమారట. చైనా కాన్సుల్ జనరల్ అమెరికా జాతీయుడు ఆర్మ్‌స్ట్రాంగ్‌ను నిలిపి చాంగ్‌ను రక్షించాడట. టెలిఫోన్‌లో యీ సంగతి బొంబాయి పోలీసులకు చెప్పాడట.

ఇదంతా ఏదో నవలలా ఉందిగాని యదార్థంగా లేదని శ్రీ నెహ్రూ అన్నారు.

ఈ విషయమై యింకా దర్యాప్తు జరగవలసి ఉన్నందున తాను మరేమీ చెప్పలేనని శ్రీ నెహ్రూ అన్నారు ఈ సంఘటనలో ఉన్నవారు గా క చూసినవారు కొందరున్నారు. అందులో టాక్సీ డ్రైవరు ఒకడు, బొంబాయిలోని పోలీసు అధికారులు యీ ఆరోపణల్ని దర్యాప్తు చేస్తున్నారు.

బొంబాయిలో అమెరికా-చైనావారిమధ్య సంఘటన

దర్యాప్తు పూర్తయ్యేవరకూ ఉద్యోగులిద్దరినీ ఇండియానుండి పోనివ్వరాదని భారత ప్రభుత్వ విజ్ఞప్తి: లోకసభలో నెహ్రూ వివరణ

న్యూఢిల్లీ, నవంబరు 30

బొంబాయిలో యిటీవల చైనా కాన్సులేట్‌లో అమెరికా పౌరుని నిర్బంధించిన సంఘటనపై దర్యాప్తు పూర్తయే వరకూ భారత ప్రభుత్వఆమోదం లేనిదే చాంగ్‌చెన్‌యును గాని ఆర్మ్‌స్ట్రాంగ్‌నుగాని భారత దేశం విడిచి వెళ్ళకుండా చూడాలని అమెరికా, చైనా కాన్సులేట్లు కోరబడినట్లు ప్రధానినెహ్రూ నేడు లోక సభలో ప్రకటించారు.

శ్రీబిజ్ సింగ్ (సో) నోటీసు యిచ్చిన వాయిదా తీర్మానంపై నెహ్రూ ప్రసంగిస్తూ అమెరికా,చైనా దేశాల ప్రతినిధులు ఉభయులూ విదేశాంగశాఖ కార్యాలయానికి వచ్చి ఆసంఘటనపై తమ తమ కథనాలను యిచ్చారన్నారు. ఇవి ఒక దానికొకటి భిన్నంగా ఉన్నవి. ఇవన్నీ చూస్తే వాస్తవికతకన్నా ఏదో కథలా కనిపిస్తున్నది. అలాంటి సంఘటనలు జరగడం చాలాఅసాధారణమైన విషయం.

నెహ్రూ ప్రసంగానంతరము వాయిదా తీర్మానము తోసివేయబడింది.

ఈసంఘటనలో రెండు అంశాలు యిమిడిఉన్నవని శ్రీనెహ్రూఅన్నారు. అందొకటిపోలీసులకు సంబంధించినది. రెండవది అంతర్జాతీయ దౌత్య సంబంధాలకు సంబంధించినది. దర్యాప్తుకై ఏవర్గమైనా ఫిర్యాదుచేస్తేనే పోలీసు అంశం తలెత్తుతుంది. ఆపని యింత వరకూ ఏపక్షమూ చేయలేదు. విదేశాంగశాఖకు ఫిర్యాదుచేయడమే జరిగింది.

నవంబర్ 27 మధ్యాహ్నం ఢిల్లీలోని అమెరికా రాయబారి విదేశాంగశాఖ కార్యదర్శిని కలసి బొంబాయిలోని చైనీస్ కాన్సులేట్‌కు చెందిన ఒక చైనా జాతేయుడు అమెరికాలో రాజకీయ ఆశ్రయంకొరకు విజ్ఞప్తి చేసుకొన్నాడనీ, యిందుపై ఏ మి చేయాలో తెలియజేయుమనిఅమెరికా విదేశాంగ వ్యవహారాలశాఖ కోరబడిందనీఅన్నారు.

నవంబర్ 28వ తేదీన అమెరికా రాయబారి కార్యాలయం ఒక అమెరికన్ జాతీయుని అపహరించి చైనా కాన్సులేట్ జనరల్ కార్యాలయంలో నిర్బంధించినట్లు ప్రభుత్వానికి ఫిర్యాదు చేసింది. అంతకుముందు రోజున ఢిల్లీలోని చైనా ప్రతినిధి విదేశాంగశాఖ ప్రతినిధినికలసి బొంబాయిలోని చైనా రాయబారి కార్యాలయముందు ఒక ప్రదర్శనం జరిగిందనీ, తమ కాన్సులేట్ సభ్యుడొకరిని ముందు రోజున అమెరికావారు అపహరించారనీ పేర్కొన్నది.

అమెరికావారి కథనం ప్రకారం అమెరికాలో రాజకీయ ఆశ్రయం కోరిన చైనీయునితో టాక్సీలో కూర్చుని వెడుతున్న అమెరికా జాతీయుని చైనాకాన్సులేటు కార్యాలయంవద్ద టాక్సీ ఆపిన సందర్భంగా చైనావారు నిర్బంధించారు.

ఈ ఉదయం చైనా రాయబారి విదేశాంగ వ్యవహారాల శాఖ కార్యదర్శిని కలుసుకొని తమ జాతీయుని నవంబర్ 26 న అమెరికా కాన్సులేట్ వారు అపహరించారనీ, నవంబర్ 27 వరకూ నిర్బంధంలో ఉంచారనీ పేర్కొన్నారు. చాంగ్ చైనా కాన్సులేట్‌లోనికి పారిపోబోతుండగా అమెరికావారు కత్తిపట్టుకొని అతనిని తరిమారట. చైనా కాన్సుల్ జనరల్ అమెరికా జాతీయుడు ఆర్మ్‌స్ట్రాంగ్‌ను నిలిపి చాంగ్‌ను రక్షించాడట. టెలిఫోన్‌లో యీ సంగతి బొంబాయి పోలీసులకు చెప్పాడట.

ఇదంతా ఏదో నవలలా ఉందిగాని యదార్థంగా లేదని శ్రీ నెహ్రూ అన్నారు.

ఈ విషయమై యింకా దర్యాప్తు జరగవలసి ఉన్నందున తాను మరేమీ చెప్పలేనని శ్రీ నెహ్రూ అన్నారు ఈ సంఘటనలో ఉన్నవారు గా క చూసినవారు కొందరున్నారు. అందులో టాక్సీ డ్రైవరు ఒకడు, బొంబాయిలోని పోలీసు అధికారులు యీ ఆరోపణల్ని దర్యాప్తు చేస్తున్నారు.

మంచిర్యాలలో ఐ.ఎన్.టి.యు.సి నాయకుని ప్రసంగం

మంచిర్యాల, నవంబరు 30

హైద్రాబాద్ ఐ.ఎన్.టి.యు.సి. నాయకులు శ్రీ జి. సంజీవరెడ్డి యీ నెల 25న సిర్పూర్ నుండి మంచిర్యాల వచ్చారు. స్టేషన్‌లో వారికి మంచిర్యాల సిమెంటు విద్యుచ్ఛక్తి కార్మిక సంఘముల తరపున ఘనమైనస్వాగతం యివ్వబడినది. తర్వాత సి. హెచ్ బాబురావు అధ్యక్షతన బహిరంగసభ జరుపబడినది. శ్రీఆరూరి రఘురాములు సిమెంటుఫ్యాక్టరీ కార్మికులతరపున శ్రీ సంజీవరెడ్డిగారికిస్వాగతము తెలిపారు.

శ్రీసంజీవరెడ్డితాను తూ॥ యూరపు దేశాలలో యిటీవల పర్యటించివచ్చిన అనుభవాలను కార్మికులకు తెలియజేసినారు. కార్మికులు ఐక్యముగా యుండి తమ హక్కులు సాధించుకోవాలని నుడివిరి. సిమెంటు వేజ్‌బోర్డు సిఫారసులు త్వరలోనే రాగలవని అందువలన దేశములోని సిమెంటు కార్మికుల జీతాలు పెరిగేఅవకాశాలు కలవు అన్నారు.

దేవరకొండలో జేబుదొంగలు

దేవరకొండ, నవం 30

దేవరకొండలో సుమారు ఒక మాసమునుంచీ అంగడిబజారు,ప్రభుత్వ బస్సులలో జేబుదొంగతనాలవల్ల సుమారు, రు. 2000- రూపాయలు ప్రయాణీకులవద్ద పోయినట్లు తెలిసినది. స్థానిక పోలీసులు, నల్లగొండ పోలీసు సూపరింటెండెంటు తగు శ్రద్ధ తీసుకొనాలని దేవరకొండ ప్రజలు కోరుచున్నారు.

డిసెంబర్ 6 వ తేదీన నేషనల్ కెడెట్ కోర్ దళాలు దేశవ్యాప్తంగా 11 వ వార్షికోత్సవాన్ని జరుపుకొంటున్నాయి.

రాష్ట్రంలో రాబీ ఉద్యమం

నిర్వహణకై తీసుకొనబడిన నిర్ణయాలు

హైద్రాబాద్, నవం 30

అధికాహారోత్పత్తికై అఖిలభారత విధానాన్ని అనుసరించి 1958-59 లో రాబీఉద్యమాన్ని, 1959-60లో ఖరీఫ్ ఉద్యమాన్ని ఆరంభించటానికి ఈప్రభుత్వము పథకాలను మంజూరు చేసింది. అలాగే 1959-60 లో కూడా రాబీ ఉద్యమాన్ని ఆరంభించుమని కేంద్ర ప్రభుత్వం సూచించింది. అవసరమైన ప్రతిపాదనలను సమర్పించుమని వ్యవసాయ డైరెక్టరుకు సలహా యివ్వబడినది. ఆప్రకారం వ్యవసాయ డైరెక్టరు ప్రతిపాదనలను సిద్ధముచేసి రాబీ ఉద్యమం రాష్ట్ర కార్యాచరణసంఘానికి చూపి, చర్చానంతరం కొన్ని సవరణలతో అది ఆమోదించిన వాటిని ప్రభుత్వానికి సమర్పించారు.

వ్యవసాయం రాబీఉద్యమం ప్రతిపాదనలను ఆమోదించి దిగువ వాటిని మంజూరు చేసింది.

1. రాష్ట్రమంతటా 50శాతంసబ్సిడీ రేటుపై 26 వేల రూపాయల ఖరీదు చేసే 52 టన్నుల గంధకం పంపిణీ, 2 రాష్ట్రమంతటా తయారీ ధరలో సగానికి పచ్చిఎరువు ప్యాకెట్ల అమ్మకము, 3.జిల్లాకి25వేలరూ.చొప్పున రైతులకు అప్పులుయివ్వడానికి 5 లక్షల రూపాయల సొమ్ము, 4. ఉద్యమ బృందాల ప్రయాణం, కరువు భత్యాల ఖర్చుకు 50 వేల రూపాయలు, 5. కరపత్రాలు పోస్టర్‌లు వగైరా ప్రచారసాహిత్యం తయారీకి 60 వేల రూపాయలు.

ఉత్తమ కృషికి జిల్లాకు రు.10 వేల చొప్పున బహుమతుల నివ్వాలనే ప్రతిపాదనను కూడా ప్రభుత్వం ఆమోదించింది.

ఈఉద్యమం 1959 రాబీ ఋతువులో ఈ రాష్ట్రంలోని దిగువ ముఖ్యమయిన ఆహారపంటల విషయములో నడుపబడుతుంది:

వరి, జొన్న, రాగి, మొక్కజొన్న ఉత్తమ విత్తనాలు, ఎరువులు, రసాయన ఎరువుల వాడకం, సస్య రక్షణ తదితర ఆధునిక వ్యవసాయ పద్ధతుల ద్వారా ఆహారోత్పత్తిని హెచ్చించటం ఈఉద్యమం ఆశయం.

రాష్ట్రములో 26,450 గ్రామాలు ఉన్నాయి. ఈ ఉద్యమ సమయంలో వీటిలో 15,000 గ్రామాలలో పనిజరపాలని సంకల్పం.

ఈ ఉద్యమం రాబీ పంటల విత్తనాల జల్లకం ఋతువుకి ముందు ఆరంభించబడి నూర్పిళ్ళు జరిగేవరకు కొనసాగించ బడుతుంది. ఇందు నిమిత్తము యేర్పాటు అయిన బృందాలు నిర్ణీత గ్రామాలలో బాగా పర్యటించి ఒక పక్షంరోజులపాటు ప్రత్యేక కార్యక్రమాన్ని జరుపుతారు. ఈ కాలాన్ని ఆయా జిల్లా వ్యవసాయాధికారులు, స్థానిక పరిస్థితులదృష్ట్యా నిర్ణయిస్తారు.

నల్గొండ జిల్లా పరిషత్తుకు ప్రతినిధిగా మేడేపల్లి పంచాయత్ బోర్డు అధ్యక్షుని ఎన్నిక

మేడేపల్లి, నవం 30

మేడి గ్రామ పంచాయితి బోర్డు అధ్యక్షుడు శ్రీ సి. రామకృష్ణారెడ్డి తురకపల్లి బ్లాకునుండి నల్గొండ జిల్లా పరిషత్తుకు ప్రతినిధిగా ఎన్నికయ్యారు. ఈయన 1959 జూన్‌లో మేడేపల్లి పంచాయత్‌కు పోటీలేకుండా అధ్యక్షుడుగా ఎన్నికైన కార్యకర్త. జిల్లా పరిషత్తు ప్రాతినిధ్యానికై వీరితో పోటీచేసిన కమ్యూనిస్టు అభ్యర్థికి 6 ఓట్లు వీరికి 26 ఓట్లు వచ్చాయి.

ఉస్మానియా విశ్వ విద్యాలయ సంస్కృత విద్యార్థి సమ్మేళనం

హైద్రాబాదు, నవం 30

అంతర్ కళాశాల సంస్కృత విద్యార్థి సంఘము ఈనెలలో నిజాం కళాశాలలో ఎన్నుకొనబడి డిసెంబరు 13వ తేదీన సమ్మేళనమును ఇరుపుటకు నిర్ణయము జరిగినది. దానికి పూర్వము అఖిల కళాశాల విద్యార్థి, విద్యార్థినుల కొరకు ఈ క్రింది పోటీలు నిర్వహింపబడును. పాల్గొనదలచినవారు తాము చదువుచున్న కళాశాల విద్యార్థి సంఘమునుండి గాని, ప్రిన్సిపాల్‌గారి ద్వారా పేర్లను పంపి పోటీలలో పాల్గొనవచ్చును. అన్నిపోటీలు నిజాం కళాశాల, సంస్కృతము హాలులో జరుగును. సమయము 4 గంటలు సాయంత్రము. జనరల్ నాలెడ్జి పోటీ 1-12 59 నాడు, సంస్కృత పద్యపఠన పోటీ 3వ తేదీనాడు, వక్తృత్వ పోటీ (సంస్కృతంలో) 9వ తేదీనాడు.

మహబూబ్‌నగర్ జిల్లా పరిషత్తు

మహబూబ్‌నగర్, నవం 30

మహబూబ్‌నగర్ జిల్లా పరిషత్తుకు మహిళాప్రతినిధులుగా శ్రీమతి సుభద్రమ్మ, శ్రీమతిగోపాలమ్మ, షెడ్యూల్డు తరగతుల ప్రతినిధులుగా శ్రీకూర్మయ్య శ్రీ మాపన్న ఎన్నుకోబడ్డారు.

మహబూబునగరంలో ఉపాధ్యాయ హర్షకులదినం

మహబూబునగర్, నవం 30

ఈ నెల 20 వ తేది మహబూబునగరు జూనియర్ బేసిక్ పాఠశాలలో పరిషత్ ఉపాధ్యాయ సంఘాధ్యక్షులు శ్రీ వి. వెంకటరత్నం అధ్యక్షతను "టీచర్స్ ఛార్టర్ డే" జరుపబడింది. బహుళార్థ సాధకోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ మహమ్మద్ షఫీ "దేశ పునర్నిర్మాణంలో ప్రాథమిక, ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయుల పాత్ర "అను శీర్షికపై ప్రసంగించారు. ఉపాధ్యాయుడు జాతి నిర్మాతగ వహిస్తున్న బాధ్యతలను గురించి శ్రీ వెంకటేశ్వరరావు మాట్లాడారు. పరిషత్ శాఖ సంయుక్త కార్యదర్శి శ్రీవి. శ్రీనివాసాచారి వందన సమర్పణం కావించారు. రాత్రి శ్రీ ఎ. రత్నంగారిచే హరికథా కాలక్షేపం చేయబడింది.

జడ్చర్ల సమితి ఉపాధ్యాయ సంఘ శాఖ పాత్రారంభోత్సవము జడ్చర్ల శాఖ సమితి ఉపాధ్యాయ సంఘం శ్రీ వి.పి. రాఘవాచారిచే యీనెలలో ప్రారంభింప బడింది. శ్రీ జి. వెంకట్రావు అధ్యక్షులుగ, శ్రీ ఎ.వి. సుల్తాను కార్యదర్శిగ ఏకగ్రీవముగా ఎన్నుకోబడ్డారు. పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ కొత్తకేశవులు శాఖకు ప్రారంభోత్సవము చేశారు. ఉపాధ్యాయులు రాజకీయ ప్రభావాలకు అతీతంగా ఉండి తమ పాఠశాలా విధులను సమర్థతతో నిర్వహించాలనియు, పంచాయతీ రాజ్యం విజయవంత మగుటకు ఉపాధ్యాయులు పరిపూర్ణ సహకారమివ్వాలని శ్రీ రాఘవాచారి అర్థించారు. మహబూబునగర్ పరిషద్ అధ్యక్షులు శ్రీ వెంకటరత్నం, కార్యదర్శి శ్రీ యస్. కృష్ణమూర్తి కూడ ప్రారంభోత్సవములో పాల్గొన్నారు. పంచాయతీసమితిఅధ్యక్షులుశ్రీకేశవులు ఉపాధ్యాయులసమస్యల పట్లసంపూర్ణ సహకారాన్ని వాగ్దానముచేశారు.—

మేడ్చల్ బేసిక్ లైయినింగు స్కూలులో వ్యాయామక్రీడలు

మేడ్చల్, నవం 30

నవంబరు 28న ప్రభుత్వ బేసిక్ లైయినింగ్ పాఠశాల ఫుటుబాల్ జట్టుకు ఉన్నత పాఠశాలా విద్యార్థులకు మేడ్చల్ లో జరిగిన ఫుట్‌బాల్ ఆటపోటీలో బేసిక్ లైయినింగు పాఠశాల జట్టు 1 గోల్ తేడాతో విజయం సాధించినది. జనవరి నెలలో జరిగే అఖిలభారత బేసిక్ విద్యా వారోత్సవముల సందర్భములో పాఠశాల తరపున ప్రత్యేక వ్యాయామక్రీడల పోటీల కార్యక్రమము యేర్పాటు చేయబడింది. కొలది దినాల క్రితము క్రొత్త బ్యాడుమెంటన్‌కోర్టు ప్రారంభోత్సవాన్ని దోమకొండ జనతా హైస్కూలు ప్రిన్సిపాలు శ్రీ వెస్లి చేశారు. వాలీబాల్ పోటీలు త్వరలో హైదరాబాదు నగరజట్టులతో నిర్వహించుటకు స్పోర్ట్స్‌క్లబ్ యేర్పాటు చేయుచున్నది

డ్రాయింగ్ పరీక్షలు

కొత్త అభ్యర్థులకు అవకాశం

హైద్రాబాద్, నవం 30

సాంకేతిక విద్య, శిక్షణ రాష్ట్ర బోర్డు హైద్రాబాదు, మరుసటి గ్రేడు 1 (లోయర్) గ్రేడు 2 (హయ్యర్) ప్రభుత్వ డ్రాయింగ్ పరీక్షల (తెలంగాణా ప్రాంతం)ను ప్రస్తుత నియమావళి, పాఠ్య ప్రణాళికల ననుసరించి పరీక్ష తప్పిన అభ్యర్థుల కొరకు మాత్రమే 1959 డిసెంబరు నెలలో హైద్రాబాదు, కరీంనగరం, మహబూబు గరం, నల్గొండ, నారాయణపేట, (మహబూబు నగరము జిల్లా-) హన్మకొండ- (వరంగల్ జిల్లా-)లలో జరుపుతున్నట్లు లోగడ పత్రికలలో ప్రకటింపబడింది. అయితే ఈ పరీక్షకు కొత్తగా కూర్చొనదలచిన అభ్యర్థులకు కూడా అనుమతి ఇవ్వడానికి ఇప్పుడు ప్రభుత్వం ఉత్తర్వులు చేసింది. 1959 పరీక్షలో తప్పిన అభ్యర్థులకు 1960 డిసెంబరు, 1961 డిసెంబరులో జరిగే పరీక్షలకు కూర్చొనుటకు అనుమతించ బడుతుంది.

కాబట్టి దరఖాస్తులను, ఫీజులను దాఖలుచేయడానికి 1959 డిసెంబరు 15 వ తేదీ వరకు గడువు పొడిగింపబడింది. ఈ పరీక్ష ఇవ్వదలచినవారు అవసరమైన వివరాలను హైద్రాబాదులోని సాంకేతిక విద్య, శిక్షణ రాష్ట్ర బోర్డు కార్యదర్శి- (సాంకేతిక విద్యా శాఖ డైరెక్టరు కార్యాలయం, "ఫియాజ్ మంజిల్". హైదరాబాద్) నుంచి కానీ లేదా తెలంగాణా ప్రాంతంలోని ప్రభుత్వ మరియు పరిగడింపబడిన విద్యాసంస్థల అధిపతుల నుంచి కాని తెలుసుకోవచ్చును.

ఆదిలాబాద్‌లో రైతుల ప్రదర్శనలు

ఆదిలాబాద్, నవంబర్ 30

ఆదిలాబాద్, బోత్, ఉట్నూర్ తాలూకాల రైతులు 3 వేలమంది కలక్టర్ ఆఫీసుముందు ఈ నెల 28 వ తేదీన ప్రదర్శనల జరిపారు. వీరుప్రభుత్వ భూముల తమకు అలాట్ చేయాలని పంటలు చెడిపోయిన ప్రదేశాలలో సహాయతా చర్యల ప్రారంభించాలని కోరారు.

పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్తు

హైద్రాబాద్, నవం 30

పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ అధ్యక్షునిగా అల్లూరి బాపినీడు ఎం.ఎల్.ఎ., ఉపాధ్యక్షునిగా జి.రంగరాజు ఎన్నికయినారు.

న్యూయార్కు పత్తి

న్యూయార్క్, నవంబర్ 30	
ప్రారంభం	33. 14
ముగింపు	33.

రు. 1500/- ఉచితము

అమృత్‌సర్ లో తు॥ బంగారము రు. 2-50.

యీ బంగారము సూదంటురాయిపై గీచి చూచిన అసలైన బంగారు గీట్లు చూపించును. దీనితో అన్ని విధములైన నగలు తయారు చేయవచ్చును. ఎంతో అనుభవముగల నగల వ్యాపారులు సయితము మామూలు బంగారమునకు దీనికి భేదము కనిపెట్టలేరు. యీ బంగారము ప్రఖ్యాతికి వచ్చుటకు గాను ప్రస్తుతము దీని వెల తులమునకు రు. 2-50 నిర్ణయించబడినది. పోస్టేజి అదనము. 3 తులములకు రు. 7/-, 6 తులములకు రు. 13/-, 15 తులములకు రు. 30/- గలదు. యీ బంగారము మంచిదని అనేకమంది ఉత్తరములు వ్రాసినారు. కాదని రుజువుపరచే యెడల రు. 1,500 బహుమతి యివ్వబడును. పూర్తి తృప్తినిచ్చును. లేని యెడల పైకము వాపసు. నేడే వ్రాయండి.

PRADHAN KARYALAYA P. B, 75 (D-11) AMRITSAR

జెమినీ సర్కస్

(పాశ్చాత్యదేశములో ప్రఖ్యాతిగాంచిన ప్రదర్శనము)

గోషామహల్ స్టేడియం

హైద్రాబాద్.

నేడు 2 ఆటలు: 6-30 గం॥ & 9-30గం॥

మ్యాటినీలు: శని, ఆదివారాల్లో ప॥ 3-30 లకు

రు. 4-80; రు. 3-37; రు. 2-25 తరగతులకు సర్కస్ ఆవరణములో ఉ॥ 10-00 గం॥ నుండి మధ్యాహ్నం 12-00 గం॥ వరకున్నూ. సా॥ 4-00 గం॥ నుండి 6-00 గం॥ వరకు అడ్వాన్సు బుకింగ్. పర్దా స్త్రీలకు గ్యాలరీలో మాత్రము ప్రత్యేక ఏర్పాట్లుగలవు.

4-12-59 శుక్రవారము సా॥ 3-30 గం॥ విడుదల

మీనాకుమారి : మీ అభిమానతార నటించిన అద్భుత చిత్రము.

నటనా నైపుణ్యముతో ఇంపైన సంగీతముగల ఉత్తమగాథ.

పి. ఎన్. లరొయ్య సమర్పించు

జాగీర్

తా॥ ప్రేమ్‌నాథ్, ఉల్హాస్, కుందీప్‌కౌర్, మహమూద్, మినోముంతాజ్.

సంగీతం: మదన్ మోహన్. దర్శకత్వం: జగ్ మోహన్ మత్తు.

అశోక్ హైద్రాబాద్. మనోహర్ సికింద్రాబాద్,

మరియు హబీబ్ - నాందేడ్. న్యూ మదన్ - గుల్బర్గా.

(Trupix) శ్రీరామ్‌పిక్చర్స్ విడుదల.

Edited Printed and Published by N. Nartham Reddy M.A for the Golkonda Publications Ltd at the Golkonda Patrikaprinting Press Hyderabad (AP)

విజయవాడ

357.1మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, ప్రసార విశేషాలు 6-35 వాద్య సంగీతము 6-40 భక్తి రంజని (హైదరాబాద్ నుండి రిలే) 7-00 తె.వా, 7-05 ఎస్. సి. శ్రీనివాసన్: వేణువు (హైదరాబాద్‌నుండి రిలే) 7-45 సంగీత శిక్షణ 8-00 ఆం.వా, 8-15 హిం.వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, వందిమాగధులు, పాటలు (ఠి), కబుర్లు 1-00 వేణువు నిలయ విద్వాంసుడు, 1-30 ఎం. ఎస్, సుబ్బులక్ష్మి, భజన (ఠి), 1-50 తె.వా, 2-00 ప్రసార సమాప్తి.

3-30 వయొలిన్; నిలయ విద్వాంసుడు 3-45 ఉన్నత పాఠశాలవిద్యార్థులకు (హైదరాబాద్‌నుండి రిలే) 4-15 వాతావరణసూచన. ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తె. వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము (7-30 ఢిల్లీనుండి రిలే) 7-40 లలిత సంగీతం: బి. ఇందిరా రంగారావు 8-00 "యుద్ధంమాకొద్దు" నాటిక (మద్రాసు నుండి రిలే) 8-30 ఢిల్లీ నుండి రిలే 8-50 మన్నార్‌గుడి కె. సావిత్రి: గోటువాద్యం (ఠి), 9-00 ఆం.వా, 9-15 లలిత సంగీతం: బి. ఇందిరా రంగారావు, 9-30 "గౌరీకళ్యాణం" హరికథ, అంబటిపూడి శివరామకృష్ణమూర్తి, భాగవతర్ 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

ప్రసంగము, ఎస్. బంగారయ్య, ప్రకటనలు, ధరలు, వాతావరణము 7-00 తె.వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, విశేషాలేమిటి? పాలకేంద్రం, సూచనలు 7-30 హైదరాబాద్ ఎ వలె 9-00 ఆం. వా, 9-15 లలిత్ సంగీత్ 9-30 హైదరాబాద్ ఎ వలె 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్ మరియు హైద్రాబాద్/సికింద్రాబాద్‌ల నుండి

కొత్త ఢిల్లీకి

నార్త్ ఇండియా ఎక్స్‌ప్రెస్ గూడ్సుబండి

మద్రాస్ మరియు సికింద్రాబాద్ / హైద్రాబాద్‌ల నుండి న్యూఢిల్లీకి బుక్‌చేయబడే వాగన్ల కొలది సామాగ్రిని త్వరితగతిన చేర్చుటకై నార్త్ ఇండియా ఎక్స్‌ప్రెస్ పేర మద్రాస్ నుండి న్యూఢిల్లీకి డైలీ ఫాస్టుగూడ్స్‌సర్వీస్ ఏర్పాటుచేయబడినది. హైద్రాబాద్ సికింద్రాబాదులు నుండి బుక్ చేయబడే సామాను (బుకింగ్ చేయబడిన రోజు మినహాయించి) ఏడవరోజు నిర్ణీత స్థలానికి అందచేయబడగలదు.

వివరములకై సికింద్రాబాదు గూడ్స్/ఇన్‌స్పెక్టర్, హైద్రాబాదు చీఫ్ గూడ్స్ క్లర్క్, డివిజనల్ సూపరింటెండెంట్ సెంట్రల్ రైల్వే సికింద్రాబాదును సంప్రదించవచ్చును.

సెంట్రల్ రైల్వే

ముచ్చటైన 3 వ వారము

పద్మినీ పిక్చర్స్ స్కూల్ మాస్టర్ (కలర్)

(గేవాకలర్ పిల్లలచే రామాయణ్ బ్యాలెట్)

అశోక్ - హైద్రాబాదు.

ఆటలు: 6-30, 9-30 గం॥

మరియు స్టేట్ - బొరంగాబాదు.

(Trupix) ఈస్టు ఇండియా విడుదల.

4 వ సంయుక్త వారము

శ్రీ సారథి స్టూడియోస్ వారి

భాగ్యదేవత

దర్శకుడు:- తాపీ చాణక్య. సంగీతం: వేణు.

(సారథి స్టుడియో హైద్రాబాద్‌లో తయారు చేయబడినది)

తా॥ సావిత్రి, రాజసులోచన, సూర్యకాంతం, జగ్గయ్య, రేలంగి, బాలయ్య.

దీపక్ మహల్ హైద్రాబాద్. ప్యారడైజ్ (ఏర్ కండిషన్డు) సికింద్రాబాద్.

ఆటలు: 6-00, 9-30 గం॥

శ్రీనివాస పిక్చర్ ప్యాలెస్ - వరంగల్.